దాశరథీ ఫార్మ్ సూటికల్ వర్క్స్,
ప్రొద్దుటూరు
L.I.C. వైద్యులచే పరీక్షింపబడి & వారిచే సిఫారసు చేయబడినవి
ఆయాసం, మూర్ఛ, కాళ్ళ వాపులు, ఉదరశూల, ఉదరవ్యాధి, మలబద్ధకం, అధికరక్తపోటు, మధుమేహం, మూత్రపిండాలు, మూత్రకోశం, పురుషులకు కలిగినబలహీనతలు, వీర్యదోషము, పురుషత్వము కలిగించునవిగా నుండేవి.
ఆంధ్రదేశమంతటా యజమాన్యం దీన్ని బ్యాటన్లు కొనవలెను.

Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 233

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

సోమవారం 26-11-1962 ★★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

అన్ని ఋతువులలో వాడవలసినవి
క్రొత్త సుఖి అందరికీ అవసరమైనది. ఒక్క రూ. 2-50 పోస్టేజి 85 న.పై
లిఫ్‌కో శుభదిన ప్రేమకానుక
LIFCO, Madras-17; M. Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches; and Higginbothams, Mount Road, Madras-2 & Railway Stalls.

నేపాం యుద్ధరంగానికి బ్రిటిష్ అమెరికన్ సైనిక ప్రతినిధుల ప్రయాణం

చైనా సేనల వ్యూహాలు భారత్ రక్షణ సమస్యల పరిశీలన

మళ్లీ దాడిజరిగితే ఎదుర్కొడానికి గట్టి పథకాన్ని తయారుచేసే యత్నం

న్యూఢిల్లీ, నవంబరు 25:

ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ ప్రాంతం యుద్ధరంగంలో రక్షణ సమస్యలను, చైనీయులు ఇటీవల ముందుకు చొచ్చుకుని వచ్చినప్పుడు అనుసరించిన వ్యూహాన్ని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు అమెరికా, బ్రిటిష్ ప్రతినిధివర్గాలకు చెందిన సైనిక నిపుణులు కొందరు ఉన్నత హోదాగల భారతీయ జనరల్స్‌తో కలిసి ఈవేళ ఉదయం అస్సాంకు బయలుదేరి వెళ్లారు.

12 సంవత్సరాల క్రిందట జరిగిన కొరియాయుద్ధంలో పర్వతి ప్రాంతాల్లో చైనీయులు పన్నిన యుద్ధతంత్రం అమెరికా యుద్ధ కార్యాలయానికి తెలిసియున్నది. ఇప్పుడు యీ పర్యటనవల్ల నేఫాలను ఆగ్నేయాసియాలోను చైనీయుల ఎలాంటి ఎత్తుగడలు పన్నుతున్నదీ ఖచ్చితంగా అంచనా వేయటానికి యీ అనుభవం తోడ్పడుతుంది.

బ్రిటిష్ నిపుణులకుగూడా నేఫాలోని యుద్ధతంత్రాలు కొట్టినపిండిగా ఉండి ఉండాలి.

ఈ బృందాలు రెండూ టేజ్‌పూర్ నుంచి తిరిగివచ్చి భారత ప్రభుత్వంతో మరోపరుప చర్చలుజరిపిన తరువాతే నేఫాలోనుండి లడక్‌లోను చైనాముప్పును ఎదుర్కొనటానికి పథకం తయారవుతుంది.

ఈ నిపుణులందరూ రేపు రాత్రికి ఢిల్లీకి తిరిగి రావచ్చు.

ఈలోగా బ్రిటిష్ కామన్వెల్త్ సంబంధాలశాఖ మంత్రి శ్రీ డంకన్ శాండీస్, అమెరికా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎవరెల్ హారిమన్ వేరువేరుగా కేంద్ర రక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్‌ను కలుసుకున్నారు. ఈ సమావేశాలకు ఢిల్లీలోని బ్రిటన్, అమెరికా రాయబారులు కూడా హాజరయ్యారు.

చైనీయుల తెరిపింపు ఎదుర్కొనేందుకు భారతదేశానికి బ్రిటన్, అమెరికాలు పరఫరాచేస్తున్న ఆయుధాలకు సంబంధించిన ఆర్థిక సమస్యలను ఈ సమావేశాలలో చర్చించారని తెలిసింది.

శ్రీ శాండీస్ నేటి సాయంత్రం కేంద్ర యాంగమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిని శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను కలుసుకుంటారు.

కృష్ణమేనన్‌తో భారత రాయబారి సంభాషణ

మాస్కో, నవంబరు 24 : భారతి రాయబారి శ్రీ టి. యన్. కౌల్ నేడు శ్రీ కృష్ణమేనన్‌తో సంభాషించారు. వివరాలు తెలియలేదుగాని గంటపైగా జరిగిన ఈ సంభాషణ ఎంతో సామరస్యపూర్వకంగా సాగినట్టు రాయబార కార్యాలయ ప్రతినిధి తెలిపారు. ఈ సంభాషణల సమయంలో రష్యా విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో కూడా అక్కడే వుండినట్టు టాస్ తెలిపింది.

ఉభయులూ పరస్పరం అర్థం చేసుకున్నారని, ఎదుటివారి పరిస్థితిని గ్రహించారని, దౌత్యవర్గాలలో తెలిసింది. రష్యా భారత్‌పట్ల తన బాధ్యతలు తప్పక నెరవేర్చుతుందని శ్రీ కృష్ణమేనన్ పునరుద్ఘాటించినట్టు మాత్రం తెలుస్తున్నాయి.

ఉభయులమధ్య సంభాషణ రెండు గంటలసేపు స్నేహ సామరస్యపూర్వక వాతావరణంలో జరిగిందని, ఈ సంభాషణ ప్రయోజనకారియేనని శ్రీ కౌల్ చెప్పారు.

"పోలియట్ "మిగ్"ల వాగ్దానం గ్రహణ పట్టి వచ్చిందా? అని అడగగా, "వ్యాఖ్యానించలేను" అని సమాధానమిచ్చారు.

సిక్కింలో పౌర రక్షణ ఏర్పాట్లు

మహారాజకుమార్ వెల్లడి: చైనా యుద్ధవ్యూహాల తీరుతెన్నుల వివరణ

గాంగ్‌టక్, నవంబరు 25: చైనా నుంచి ఏర్పడిన ఘోరప్రమాదంనుప్యాకిక్కిలో పౌరరక్షణ ఏర్పాట్లను పథకాలు శీఘ్రగతిన తయారవుతున్నట్టు సిక్కిం మహారాజకుమార్ శ్రీ పి. టి. పమ్‌గ్యాల్ నిన్నటికిక్కడ విలేఖరుల గోష్ఠిలో చెప్పుకొచ్చారు.

డిసెంబరు మొదటివారానికి అవి సిద్ధం కాగలవన్నారు. ప్రజా సలహా సంఘం నియమించే పౌరరక్షణ ఉపసంఘం ఆధ్వర్యాన ఏర్పాట్లు జరుగగలవన్నారు.

అత్యాంత పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రజా సమీకరణ జరుగుతున్నదట.

చైనా ఎత్తుగడలు

చైనా ఉద్దేశాలు గురించి ఒక విలేఖరి అడుగగా ఒక కేంద్రంలో సైన్యాన్ని విశేషంగా చేర్చి అతిక్రమణల మరో కష్టాపరంపరను దబ్బుతీయడం చైనావారి ఎత్తుగడలలో ఒక ప్రత్యేకతఅని జవాబిచ్చారు.

యుద్ధానికి బ్రహ్మాండంగా సన్నద్ధులైనవారితో పోరు నివారించడం వారి లక్ష్యమంటూ చాంగ్‌తోను, కొరియా, వియత్‌నామ్‌లలోను వారట్టి వ్యూహాలు అనుసరించారన్నారు.

టిబెట్‌లో చైనీయుల ఆక్రమణలో వున్న రెండు సిక్కిం లంకల విముక్తి విషయమై భారతప్రభుత్వంతో కొంతకాలంగా చర్చ సాగిస్తున్నట్టు ఇంకో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

త్రిపుర పట్టణాల్లో బ్లాకౌట్

అగర్తలా, నవం 25. అగర్తలా పణుమువోహో త్రిపురలో తొమ్మిది పట్టణాలు నవంబరు 21 నుండి బ్లాకౌట్‌లో వున్నాయి.

భద్రతా చర్యగా త్రిపుర పరిపాలన తీసుకున్న ఈ చర్య విరళభికముగా అమల్లో వుంటుంది.

బ్లాకౌట్ అమలు జరపడములో ప్రజలు సంపూర్ణముగా సహకరిస్తున్నట్లు బల్పయురినుండి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి. కుక్రిపారము నుండి అక్కడ బ్లాకౌట్ అమలు జరిపారు.

పారిశ్రామిక శాంతి తీర్మానం అమలు

న్యూఢిల్లీ, నవంబరు 24 : ఉత్పత్తికి సంబంధించిన 'పారిశ్రామిక శాంతి' తీర్మానభాగం అమలుచేయడమై ప్రభుత్వానికి సలహాఇచ్చేందుకు 6 గురుసభ్యులతో కేంద్ర కార్మికశాఖ ఒకసంఘం నియమించింది.

ఉత్పత్తి పెంచడానికి, ఖర్చులు తగ్గించడానికి తీసుకోదగు చర్యలను గూడా ఈసంఘం పరిశీలిస్తుంది. ప్రణాళికాసంఘసభ్యుడు శ్రీ యం. యస్. భాకర్ దీనికి అధ్యక్షులు. శ్రీ యస్. టి. మెహతా (కార్మికశాఖ) కార్యదర్శిగా వుంటారు.

గ్రామీణకృషికి పరిశ్రమల యజమానులు కార్మికులు సహకరించాలని, ఉత్పత్తి పెంచడానికి కాయకష్టులా కృషిచేయాలని ఆ తీర్మానభాగం చెబుతున్నది. పనిక్షేత్రాలలో శాంతిచేందుకు తగు వాతావరణం సృష్టించాలని కూడా సూచిస్తున్నది. ఈ నెల 3వ ఈ తీర్మానం ఆమోదించారు.

భారతభాగాలు చైనాలో కల్పుతూ కమ్యూనిస్టుదేశాల్లో ఘర్షణలు

పెకింగ్ దురాక్రమణ యుద్ధానికి రష్యా, తూర్పుయూరప్‌రాజ్యాల ఆయుధాలసప్లై

బెర్లిన్, నవంబరు 25: చైనా ఆక్రమణలో వున్న ప్రాంతం చైనాదిగా చూపే భారతదేశ పటాన్ని క్రొత్తగా రష్యా, దాని ఉపగ్రహదేశాలు తయారుచేస్తున్నట్లు తూర్పుఐరోపా జాతీయ వర్గంవారొకరు తెలియజేశారు.

ఈ నివేదించిన దేశపటాలు పీకింగ్‌లో అప్పుడు వెలువడగలవట.

రష్యా, రుమేనియాలు గత 10రోజులలో చైనాకు చమురు పరఫరా మరింతగా చేస్తున్నాయని చెప్పారు. కొన్నివందల చమురు ట్యాంకులు వ్యాగన్ రష్యా - బొటర్ మంగోలియాలగుండా చైనాకు బయలుదేరాయి. రష్యన్ పెట్రోలుకూడా వెంటవెంటనే పరఫరా అవుతున్నది. పైగా, రష్యా, జెకోస్లోవేకియాలు భారీ ఆయుధాలను, ట్యాంకులను, శిక్షకులను, మెకానిక్‌లను పంపుతున్నట్టు కూడాను.

[illegible] కొన్ని [illegible] గాను బాల్టిక్, లీప్‌జిగ్ విద్యార్థులు నిధులను చైనా సైనికులకు పంపిస్తున్నారు.

పదంతులను వినవద్దు వదంతులను వ్యాప్తి చేయవద్దు



దేశ రక్షణావసరాలకు తగ్గట్లు విద్యావిధానంలో మార్పులు

సైన్సు, వ్యాయామవిద్యలకు ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్రాలకు కేంద్రం సలహా

న్యూఢిల్లీ, నవంబరు 25:

చైనీయుల దండయాత్ర మూలంగా నూతనంగా ఏర్పడిన పరిస్థితినిబట్టి వచ్చే అవసరాలను తీర్చేందుకు, విద్యాపథకాల స్వరూపం మార్చి పునర్వ్యవస్థీకరించాలని కేంద్ర విద్యాశాఖ రాష్ట్రప్రభుత్వాలన్నిటినీ కోరింది.

విద్యావిద్యుద్ధి పథకాల లక్ష్యాలకు దెబ్బతగలని విధంగా ఈ పునర్వ్యవస్థీకరణ జరగాలని కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎన్. కిర్‌పాల్ రాష్ట్రప్రభుత్వాలకు వ్రాసిన లేఖలో సూచించారు. రక్షణకృషికి తోడ్పడే నిమిత్తం ఏర్పాటైన విద్యావిషయక కార్యకలాపాలను పటిష్టంచేస్తూ కేటాయింపులలో నర్దుబాట్లు జరగాలన్నారు.

అసాధారణపరిస్థితిని ఎదుర్కొనడానికియువజనులు ప్రదర్శించిన ఉత్సాహాన్ని నిర్మాణాత్మకమూ, ఫలప్రదమూ అయినమార్గాలలో సమీకరించుకోవాలనీ, పాఠశాలలోనూ, వెలుపలకూడా ఉపాధ్యాయుల నాయకత్వంక్రింద ఈ ఉత్సాహాన్ని క్రమశిక్షణాయుతమైన శక్తిగా రూపొందుకోవాలనీ ఈ లేఖ పేర్కొన్నది.

జీవరక్షణకృషిని బలపరిచేందుకు పలు చేయవలసిన వయస్సును పెంచాలని సూచించారు. ఈలోగా ఉదారంగా ఉద్యోగకాలం పొడిగించాలన్నారు. ఇది వరకే ఉద్యోగవిరమణం చేసి, దైహికంగాను, మానసికంగాను పనిచేయగలిగిన స్థితిలో ఉన్నవారికి తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలన్నారు.

విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులుగా నియమించేందుకు ఇప్పుడు విధించిన అర్హతలను పునఃపరిశీలించాలనీ, విజ్ఞానశాస్త్రంలో పట్టభద్రులైన యువకులు ఉపాధ్యాయవృత్తిలో ప్రవేశించగలిగేందుకు స్వల్పకాలికకోర్సులు నిర్వహించాలనీ తెల్పారు.

పాఠశాలలలో విజ్ఞానశాస్త్ర బోధనా పద్ధతులను సత్వరం విస్తృతపరచగలిగేందుకు లాబరేటరీ అవసరాలను పునఃపరిశీలించి, సంక్షిప్తపరచాలని శ్రీ కిర్‌పాల్ తెలియజేశారు. లాబరేటరీలను సంపూర్ణంగా వినియోగించుకొనడానికి పిల్లలే తెగిపోయిన పట్టాలను పెట్టాలన్నారు. పట్టణాలలో విరిగిన పాఠశాలలలో ఉపయోగార్థం కేంద్ర లాబరేటరీలను ఏర్పాటుచేయాలనికోరారు.

వ్యాయామవిద్యా కార్యక్రమాల సంగతి ప్రస్తావించి, విద్యార్థి సైనిక దళాలను, జాతీయ క్రమశిక్షణా పథకాన్ని వెంటనే విస్తృతపరచాలని విద్యాశాఖ కార్యదర్శి సూచించారు. ఈ విస్తరణ కార్యక్రమాలు సత్వరంగా అమలుజరగాలంటే ఉపాధ్యాయులపాత్రలోనటం అవసరం అన్నారు. కళ్ళుబొట్టు మొదలైన యువజన సంస్థలను పటిష్టంచేసి, పెలవలలో యువజనులు ప్రయోజనకరమైన పనిచేయు గలిగేందుకు అవకాశాలు కల్పించాలన్నారు.

ఢిల్లీలో చైనాఉద్యోగి అరెస్టు

భారత వ్యతిరేక కార్యకలాపాలకు

న్యూఢిల్లీ, నవంబరు 24 : యూపీ ప్యూపిల్ ఫుట్ అనే ఒక చైనీయుణ్ణి విదేశీయుల నిర్బంధపత్ర ఉత్తరువుల్ శ్రీ టి. రిగి పెడతారు

(1962) కింద నేడు అరెస్టుచేశారు. ఒక చైనా దుకాణంలో పనిచేస్తున్న ఫుట్ భారత వ్యతిరేక కార్యకలాపాలకు అరెస్టు అయినాడు.

దేశంలో అసాధారణ పరిస్థితి ప్రకటింపబడిన తరువాత రాజధానినగరంలో యిలాంటి అరెస్టు జరగటం యిదే ప్రథమము.

చైనా యుద్ధ విరమణలో సందిగ్ధాంశాలు

వివరణ కావాలని ఢిల్లీ వర్తమానం

భారతీయ యుద్ధఖైదీల సమాచార సేకరణకు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 24 :

విదేశాంగ కార్యదర్శి శ్రీ ఎం. జె. దేశాయ్, ఇక్కడి చైనా దౌత్యప్రతినిధిని నిన్న ఆహ్వానించి చైనాప్రభుత్వం పంపిన యుద్ధవిరమణ ప్రతిపాదనలలోని అనేక సూచనలకు వివరణ కోరారు.

ఈ విషయాన్ని తన ప్రభుత్వానికి తెలియజేస్తానని చైనా ప్రతినిధి వాగ్దానంచేశారని విదేశాంగవ్యవహారాలశాఖప్రతినిధి ఒకరు విలేఖరులకు తెలియజేశారు.

ఏయే అంశాలపై వివరణ కోరిందీ చెల్లడించటానికి యీ ప్రతినిధి నిరాకరించారు.

యుద్ధవిరమణకు, సైనికబలాల ఉపసంహరణకు తాను చేసిన ప్రతిపాదనలను తనకు తాను ఏకపక్షంగా అమలుజరుపదలచటం, 1962సెప్టెంబరు 8నాటి పరిస్థితిని పునరుద్ధరించాలన్న భారతప్రభుత్వ సూచనను చైనా అంగీకరించినట్లు పరిగణించవచ్చునా? అని విదేశాంగశాఖ అడిగి ఉండవచ్చునని యిక్కడ కొందరు భావిస్తున్నారు.

ఇంతేకాకుండా "ప్రత్యక్షంగా తీసుకున్న అధీనంలోవున్న పరిహారపు రేఖ", "అసంపూర్వికము, సంప్రదాయసిద్ధము అయిన రేఖ" "అక్రమమైన మెక్‌మాహోన్ రేఖ" యీ మూడు రేఖలను సుస్పష్టంగా నిర్వచించవలసినదిగా గూడా విదేశాంగశాఖ కార్యదర్శి చైనాప్రతినిధినికోరారని సూచిస్తున్నారు.

లడక్ నీఫాలలో కాల్పులు లేవు

న్యూఢిల్లీ, నవంబరు 24: లడక్‌లోను నీఫాలోను, ఏ విధమైన కాల్పులు జరుగలేదనీ, చైనా - భారత సరిహద్దుల్లో ఉభయరంగాల్లోను భారతి పోలీసుల గస్తీ చర్యలు తప్ప పరిహారపు ప్రశాంతంగానే ఉన్నదనీ రేడియో వెలువడిన అధికార ప్రకటన పేర్కొన్నది.

చైనీయులు పట్టుకున్న ఖైదీలు: రెడ్‌క్రాస్‌కు భారత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 24 :

చైనా యుద్ధఖైదీలెవరూ తమవద్ద లేరనీ, భారతప్రభుత్వం, అంతర్జాతీయ రెడ్‌క్రాస్‌కు తెలియజేసింది. చైనీయుల చేతుల్లో ఉన్న భారత యుద్ధఖైదీలను - సైనికులు, పౌరులు ఉభయులు-గురించి సమాచారం గ్రహించవలసినదిగా గూడా రెడ్‌క్రాస్‌ను అభ్యర్థించింది.

ఈ సందర్భంలో అంతర్జాతీయ రెడ్‌క్రాస్, ఢిల్లీ, పెకింగ్‌లకు ఒక ప్రతినిధిని పంపాలని ఆలోచిస్తున్నది.

భారతసైనికులకు జర్మనీ ఉన్నిదుస్తులు

న్యూఢిల్లీ, నవంబరు 24: పశ్చిమ జర్మనీ ప్రభుత్వం, భారత సైన్యానికి 128 టన్నుల దుస్తులను విరాళం యిచ్చింది.

ఈ ఉడుపులో 20 వేల ఉన్నికోటులు, రకానికి 10 వేలు చొప్పున యుద్ధ ఉడుపులు, నీళ్లు చొరని బూట్లు, మేజోళ్లు, ఉన్ని టోపీలు, ఉన్ని స్వెట్టర్లు, నిద్రపోయే సంచులు, చేతిబోళ్లు (గ్లౌస్) ఉన్నాయి. ఈ పార్సెల్‌లో ఒక సైనికదివిజన్‌కు సైగా దుస్తులు అమరగలవు.

అమెరికా సైనిక వైద్యబృందం ఆగమనం

న్యూఢిల్లీ, నవంబరు 24: శీతాకాలపు వాతావరణ పరిస్థితుల్లో భారత వైద్యసదుపాయాలు విపరీతంగా అమర్చవలసింది భారతప్రభుత్వానికి సలహా యిచ్చేనిమిత్తం అమెరికాకుంచి సైనిక వైద్యబృందం ఒకటి నేడిక్కడికి చేరుకున్నది.

అమెరికా సైనిక వైద్యబృందానికి చెందిన కర్నల్ కె. డి. ఆర్. శ్రీ కెస్ యఫ్. జేక్ యీ బృందంలో ఉన్నారు.

అస్సాంకు అవసరసరుకుల సప్లై

న్యూఢిల్లీ, నవంబరు 24 - జాయింట్ స్టీమరి కంపెనీలను చెందిన పాకిస్థాన్ సిబ్బంది పమ్మెల్ల నాకా సర్వీసు నిలిచిపోయిన కారణంగా అస్సాంకు కావలసిన అత్యావసర సరుకులను రోడ్డుద్వారా పరఫరాచేయటానికి కేంద్ర రవాణాశాఖ ఒక క్రొత్త పంథను ఏర్పాటుచేస్తున్నది.

ఈసందర్భంలో భారతప్రభుత్వం, క్రొత్తగా 50 ట్రక్కులు కొంటున్నట్లు తెలుస్తున్నది.

కోలార్ గనుల్లో ప్రమాదం

లాబర్ట్‌పేట పేట (కె.జి.యఫ్) నందు దుర్గం బంగారు గనులలో నిన్నరాత్రి ఒక రాయి పడి ఇద్దరి మరణించారని కార్మికులు తెలిపారు. మరో ఎనిమిదిమంది గాయపడ్డారు.

అడిగినలో ఒక్కటే పైభాగం నుంచి మట్టి అంచులపడ్డ చేతు మరొకరని కార్మికుడు చనిపోయాడు.

ఖాట్మాండ్ నుంచి ఢిల్లీకి

ఖాట్మాండ్, నవంబరు 24 : నేపాల్ రాజు మహేంద్ర ఢిల్లీకి బయలుదేరారు. ఆయన ఢిల్లీలో కొద్దిరోజులు వుంటారు.

భారత్ పాకిస్తాన్ల మధ్య రాజీకి శాండీస్ యత్నం

బ్రిటిష్ ఉపమంత్రి శ్రీ టిన్నె వెల్లడి: చైనీయుల ప్రతిపాదనపై వ్యాఖ్య

కలకత్తా, నవంబరు 25: చైనా చేసిన యుద్ధవిరమణ "ఏదో"గా కనుపించిందని, నిజానికి దాన్నిగురించి "ఏదో" చెప్పజాలమని బ్రిటిష్ ప్రభుత్వ కామన్వెల్త్ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ జాన్ టిన్నే నేడు విలేఖరులతో అన్నారు.

"ఈ ప్రతిపాదన స్పష్టంగా లేనందున భారతప్రభుత్వం కోరిన వివరణలను కోరింది."

ఈ పరిస్థితిలో జాయింటు స్టీమరు కంపెనీలో పనిచేస్తే పాకిస్తానీ సిబ్బంది పమ్మెల్ల కట్టడంతో వచ్చిన చిక్కులు వారు తెలుసు. దీనివల్ల ఈ కార్యభారతానికి కలకత్తాలో సదీమార్గాన గల సంబంధాలు తెగిపోయాయి."

"కామన్వెల్త్ సంబంధాల మంత్రి శ్రీ డంకన్ శాండీస్ పాకిస్తాన్‌కూడా పంపదల్చినమన్నారు. అక్కడి వారుకు సలహాలుసూచించి భారతి-పాకిస్తాన్ మధ్య గల తేడాలోని అత్యావసర అంశాలు గురించి ఒక విప్పడం కుదిరేట్లు ప్రయత్నిస్తారు."

"అస్సాంలోయకు వరదలప్రాంతాలనుంచి బ్రిటిష్ జాతీయులను ఖాళీ చేయించే విషయంలో భారతి ప్రభుత్వం చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది. వీరికి ఏవయినా ఇబ్బందులుంటే నేను విచారిస్తాను."

భారతి ప్రజల ధైర్యసాహసాలను కొనియాడి, మెచ్చుకుంటూ, పెరుగుతోందన్న సంక్షోభాలు భారతదేశం గుర్తించేవని శ్రీ టిన్నే అన్నారు.

శ్రీ టిన్నే, సర్ నెవర్డ్ బాల్ లేపు

సేలావద్ద చిక్కుపడ్డ భారతసేన

సేనాని రక్షణ

నేఫా ఫ్రాంటు, నవంబరు 24 : సేలా కనుమవద్ద చిక్కుబడిపోయిన భారతి దళాలసేనాని మేజర్ జనరల్ ఎ. యస్. పతానియాను మిన్నగా భారతి హెలికాప్టరులో ఇక్కడకు సురక్షితంగా తీసుకు వచ్చారు. గాయపడిన మరొకరి కూడా అందులోనే తీసుకొచ్చారు.

తిండి, నీరు, లేకుండా ఐదురోజులుగా జనరల్ పతానియా అడవులు కొండలుగుండా పయనిస్తున్నట్లు తెలియగా, హెలికాప్టర్ అన్వేషణ ప్రారంభించింది.

చైనావారు సేలా-బొందిలాల మధ్య కొండకు గండికొట్టి పథకితంగా వేరయిపోయిన ఇతర సైనికులు - అధికారులు కూడా చైనావారు తమ కనుకుంచి మెదావప్రాంతానికి వచ్చేప్రయత్నంలో వున్నారు.

ఛాంపియన్
రోలింగు షట్టర్లు
వాడండి.
తయారుచేయువారు
చోడే అప్పారావు & సన్స్
Manufacturers of Small Scale Sugar Plants etc
పోస్టు బాక్సు నెం. 8, కాకినాడ (A. P.)
SWASTIK

ప్రణాళికాసంఘం అధ్యక్షుడు

మాస్కో, నవం 24: సోవియట్ ఉపప్రధాని శ్రీ మికోయాన్ ప్రణాళికాసంఘం అధ్యక్షుడుగా నియమించబడినట్లు టాస్ ప్రకటించింది.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

టెండరు నెంబరు S/289/46(FS)/62

ఇనుము, ఉక్కు తుక్కు అమ్మకం

పెరంబూరు, హార్బర్, మైసూరు సౌత్ నందలి జనరల్ స్టోర్స్ వందుర్లు, గోల్డన్ రాక్ నందలి వర్క్ షాపులలోగల డిపో స్టోర్స్ వందుర్లు, గోల్డన్ రాక్ నందలి ఇంజనీరింగ్ స్టోర్స్ డిపోవందుర్లు రెలు కమ్ములు, స్లీపర్లు, ఆకురాలు (స్ప్రింగులు, డాగ్ స్పైయక్స్, హూప్ బిరన్ మరియు మెల్టింగ్ స్క్రాప్ పామ్ గిలాటిన్ షేర్స్ (ఇనుము, ఉక్కు) ఇండస్ట్రియల్ స్క్రాప్ ఖరీదుచేసి, దొర్తుకొనినిపోవుటకు సీలువేసిన టెండర్లను కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, దక్షిణ రైల్వే, అయనావరం, మద్రాసు-23 వారిచేత 17-12-62 తేదీ మ॥ 3 గంటలలోగా అందుకొని, అచేదినము పా॥ 3-15 గంటలకు తెరువబడును.

నిర్ణీత టెండరు ఫారములు కావలసిన వారు కాపీ ఒకటికి రు 5/- వంతున రొకముగా లేక ఎం.ఒ.గా చెల్లించి, పొందవచ్చును. మరే విధముగా సొమ్ము చెల్లించినా అంగీకరింపబడదు.

టెండరు ఫారములు 12-12-62 తేదీ మ॥ 3 గంటలకు తరువాత జారీ చేయబడవు.

కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్
దక్షిణ రైల్వే, మద్రాసు.

తేజ్‌పూర్‌లో యథాస్థితి

తేజ్ పూరు, నవంబరు 24: ప్రజలను పటణంవిడిచి వెళ్లమనిగాని వెళ్లిపోయినవారిని తిరిగి వచ్చెయ్యమనిగాని ప్రభుత్వం చెప్పడంలేదని డిప్యూటీకమిషనర్ శ్రీ కె. డి. యాక్. సింగ్ నేడు విలేఖరులకు తెలియజేశారు. ఈ నెల 20: నెల్బోయినవారిలో కొందరు తిరిగి వచ్చారు. ఇంగులో తొటల యజమానులైన బ్రిటిష్‌వారుకూడా వున్నారు. ప్రభుత్వ కార్యాలయాలన్నీ తెరచి వున్నాయి. ముఖ్యమైనశాఖల పనిచేస్తున్నాయి" అని వివరించారు.

"ప్రభుత్వోద్యోగులు కొన్ని దబ్బతినాయంతి, టెలిఫోన్ పునరుద్ధరణలో తిరిగి పరిస్థితి మామూలుకువచ్చింది. ఆహార కొరతేలేదు" అనికూడా చెప్పారు. పట్టణంలో శాంతిభద్రతలు కాపాడబడుతున్నవన్నారు.

కావలెను

భీమవరంతాలూకా, ఆకివీడు గ్రామంలోని సి. యస్. మిడిల్ స్కూలులో పని చేయుటకు ఒక తెలుగు పండిట్ గ్రేడు II (ఎంట్రన్స్)న్నూ, ఒక డ్రిల్లు టీచరు (P.E.T. Lower)న్నూ కావలెను. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను పశ్చిమగోదావరిజిల్లావిద్యాశాఖాధికారి తణుకునకున్నూ మరియు స్కూలు మేనేజరు ఆకివీడునకున్నూ 30-11-62 తారీఖులోపుగా పంపుకొనవలెను.

వె॥ యం. యల్. మొజస్, మేనేజరు
& కరస్పాండెంటు, ఆకివీడు.

కావలెను

ఈ క్రింది ఉద్యోగములకు పలుకుబడి, సామర్థ్యముగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

*డివిజనల్ మేనేజర్లు*బ్రాంచి మేనేజర్లు*రెసిడెన్షియల్ మేనేజర్లు

దక్షిణ ఇండియాలోని ప్రతి వ్యాపారకేంద్రమందు, కడుపుతైముతో చేరిన యీ క్రింది జీతము స్కేలున్నపై వీరు నియమింపబడగలరు.

డివిజనల్	:	రు. 500—1185
బ్రాంచి	:	రు. 375— 935
రెసిడెన్షియల్	:	రు. 125— 560

వీరికి అదనముగా ప్రయాణఖర్చులు, ఆఫీసు అలవెన్సు ప్రావిడెంటు ఫండు, గ్రాచ్యుయిటి, బోనస్ వగైరా వసతులుకూడా గలవు.

* అకౌంటెట్లు * గుమాస్తాలు * స్టెనోటైపిస్టులు(స్త్రీ/పురుషులు) ఉద్యోగములకుకూడా యీ ఆఫీసులకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తులు నిర్ణీతఫారములపై పంపవలెను. దరఖాస్తు కాపీలు యింకా లీగా ఉద్యోగములకు సంబంధించిన వివరములుగల పెట్టె ఒకటికి రు.1రొఖం ఎం.ఒ క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరురూపంలో చెల్లించి, రిజిస్టర్డుఆఫీసునుండి పొంది, భర్తీ చేసి యీక్రింది అడ్రసుకు పంపవలెను.

యునీక్ మోటారు
& జనరల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు:
నోబుల్ చేంబర్స్, పార్శీ బజారు వీధి, ఫోర్ట్, బొంబాయి.

తూర్పు & ఆగ్నేయ రైల్వేలు

నోటీసు

తూర్పు/ఆగ్నేయ రైల్వేల డివిజనల్ ఆసుపత్రులు మరియు హెల్త్ యూనిట్లయందు 1962 డిసెంబరు 15 వ తేదీతో ప్రారంభమయ్యే యీక్రింద శిక్షణ కోర్సులలో ప్రవేశింపగోరు అభ్యర్థులనుండి, వారి స్వంత దస్తూరితో దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులకు శిక్షణకాలములో స్టయిఫండుగాని వివాహ వసతిగాని యివ్వబడదు. కానీ శిక్షణమాత్రము ఉచితము. శిక్షణ పొందిన వారికి రైల్వే సర్వీసునందు యోగ్య ప్రత్యేక సదుపాయములు వుండవు. ఉద్యోగ విషయంలో అప్పుడప్పుడు తయారగు విధులు, నిబంధనలకు వీరు బద్ధులై వుండవలెను.

(ఎ) అగ్రిలరీ నర్సింగ్:—

(i) ఈ కోర్సు 16 నుండి 35 యేండ్ల మధ్య వయస్సుగల స్త్రీలకు మాత్రమే పడుపబడును. (2) రైల్వే ఉద్యోగుల కుటుంబమునకు చెందినవారు, వారిపై ఆధారపడి యున్నవారు మరియు సదరు ఉద్యోగులకు పరిచయస్థులై; యితరులు మాత్రమే యీ కోర్సులో చేర్చుకొనబడుదురు. (3) కనీస విద్యార్హతలు—VIII తరగతి క్లాస్ ప్రాయి. (4) రాష్ట్ర ప్రభుత్వము అనుసరించు నట్టి సిలబస్ నే అనుసరింపబడును. (5) ఈ కోర్సు కాలపరిమితి 3 సెలలు మాత్రమే. కోర్సు పూర్తి అయిన తరువాతి రైల్వే అడ్మినిస్ట్రేషన్ వారు సర్టిఫికేటు నిచ్చెదరు. (6) దరఖాస్తులను 1962 నవంబరు 30 వ తేదీలోగా ఆయా డివిజనల్ మెడికల్ ఆఫీసర్లు/వర్క్ షాప్ మెడికల్ ఆఫీసర్లు లేక చీఫ్ మెడికల్ ఆఫీసర్, తూర్పు రైల్వే, 38 చౌరంగీ రోడ్, కలకత్తా వారికిగాని లేక చీఫ్ మెడికల్ ఆఫీసర్, రైల్వే, గార్డన్ రీచ్, కలకత్తా వారికిగాని అందేటట్లు పంపవలెను. (7) ప్రస్తుతము యీ శిక్షణ యీ క్రింది కేంద్రములో యివ్వబడును అభ్యర్థి తాను యే ఆసుపత్రిలో శిక్షణ పొందగోరునదియు తెలుపవలెను.

తూర్పు రైల్వే: సీల్దా, లిలూహా, కాంచీరపారా, జమల్పూరు, అసన్‌సోల్, గయ, దినపూరు, మొఘల్ సరాయి, ధనబాద్, ఆగ్నేయ రైల్వే: గార్డన్ రీచ్, ఖరగ్‌పూరు, ఆద్రా, చక్రధరపూర్, బిలాస్‌పూరు, హాల్తేరు, సైన్పూరు, తాతానగర్, కుర్దారోడ్.

(బి) హోమ్ నర్సింగ్:—

(i) ఈ కోర్సు స్త్రీలకుమాత్రమే బోధింపబడును. అవగాన రైల్వే ఉద్యోగములోనున్న స్త్రీలకు, వారిపై ఆధారపడియుండువారికి, మరియు వారికి పరిచయంగల యితరులకు. (2) కనీస విద్యార్హతలు: క్లాసు VII స్థాయి. (3) సిలబస్, సెయింట్ జాన్ అంబులెన్స్ అసోసియేషన్ (ఇండియా) వారిచే బోధింపబడు పద్ధతిపైనుండును. (4) ఈ కోర్సు తూర్పు/ఆగ్నేయ రైల్వేలోని అన్ని ఆసుపత్రులలోను, హెల్త్ యూనిట్లలోను జరుపబడును. (5) అభ్యర్థులు తాము శిక్షణ పొందగోరు ఆసుపత్రి మరియు హెల్త్ యూనిట్ పేరు తెలుపవలెను. (6) దరఖాస్తు ఫారము తూర్పు మరియు ఆగ్నేయ రైల్వేయొక్క ఆయా డివిజనల్/వర్క్ షాప్/అసిస్టెంటీ మెడికల్ ఆఫీసర్లు/అసిస్టెంటు సర్జనులకుగాని లేక చీఫ్ మెడికల్ ఆఫీసర్, తూర్పు రైల్వే, 38 చౌరంగీరోడ్, కలకత్తా లేక చీఫ్ మెడికల్ ఆఫీసర్, ఆగ్నేయ రైల్వే, గార్డ 5రీచ్, కలకత్తా వారికిగాని 1962 నవంబరు 30 తేదీలోగా చేరునట్లు పంపవలెను.

(సి) ప్రథమ చికిత్స:—

(1) ఈ శిక్షణ, రైల్వే ఉద్యోగములోనుండు స్త్రీలు/పురుషులకు, వారిపై ఆధారపడియుండు వారికు మరియు వారికి పరిచయముగల యితరులకు యివ్వబడును. (2) కనీస విద్యార్హత: హిందీ, ఇంగ్లీషు, లేక మరే ప్రాంతీయభాషనైనా చదువను వ్రాయను, చక్కగా అలవడి యుండవలెను. (3) ఈ శిక్షణ తూర్పు/ఆగ్నేయ రైల్వేలయొక్క అన్ని ఆసుపత్రులు, హెల్త్ యూనిట్లయందు యివ్వబడును. (4) అభ్యర్థి తాను శిక్షణ పొందగోరు ఆసుపత్రి మరియు హెల్త్ యూనిటు పేరు తెలుపవలెను. (5) దరఖాస్తు ఫారమును తూర్పు/ఆగ్నేయ రైల్వేలలోని ఆయా డివిజనల్/వర్క్ షాప్/అసిస్టెంటు మెడికల్ ఆఫీసర్లు/లేక అసిస్టెంటు సర్జనులకు పంపవలెను. లేదున్న చీఫ్ మెడికల్ ఆఫీసరు, తూర్పు రైల్వే 38, చౌరంగ్ రోడ్, కలకత్తా వారికిగాని/చీఫ్ మెడికల్ ఆఫీసరు, ఆగ్నేయ రైల్వే, గార్డ 5రీచ్, కలకత్తా వారికిగాని 1962 నవంబరు 30 తేదీలోగా చేరునట్లు పంపవలెను.

చీఫ్ మెడికల్ ఆఫీసర్
ఆగ్నేయ రైల్వే

చీఫ్ మెడికల్ ఆఫీసర్
తూర్పు రైల్వే

పదవీస్థానాలనుంచి పారిపోయేవారిపై తీవ్రచర్యలు

రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వ ఉత్తరువులు

న్యూఢిల్లీ, నవంబరు 23: అవాంతర పరిస్థితి కాలంలో పదవీస్థానాలను చెప్పకుండా వదిలిపెట్టి పోయే ప్రభుత్వోద్యోగులపై తీవ్ర చర్యలను కోవటమువుందని కేంద్ర ప్రభుత్వం పౌర అధికారులకు, ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలలోని వారికి, ఉత్తరువులు పంపుతోంది.

అటువంటి ఉద్యోగులు ఉద్యోగం నుంచి బర్తరఫ్ లేక తొలగింపబడటానికే కాక పదోన్నతికు కూడా పాత్రులు అవుతారు.

హోంమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి అస్సాములో రెండుతోలులు సర్వులనచేసి వచ్చినతర్వాత ఈ ఉత్తరువులు జారీ అవుతున్నాయి. వీటిని రాష్ట్రప్రభుత్వాలకు పంపుతున్నారు. నేఫాలో యుద్ధమవల్ల సరిహద్దు ప్రాంతాలలో పౌరజీవితం ఏవిధంగా పరిణమించిందో పరికించటానికే శ్రీలాల్ బహదూర్ అక్కడికి వెళ్ళివచ్చారు. ఒక్క తేజ్ పూర్ లో తప్ప తిక్కిన్నవన్నీ తోట్లా ప్రజలు మామూలుగానే జీవిస్తున్నట్లూ భీతి హం కలిగిన జాడ ఏమీ లేనట్లూ అయనకు కనిపించింది.

తేజపూర్ లో, అధికారులూ ఉద్యోగులూ ఖాళీచేయవలసిందని ప్రజలకు సలహా ఇవ్వడంవల్లనే పౌరజీవితం స్తంభించిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు అక్కడకూడా మామూలు పరిస్థితి ఏర్పడుతోంది. ప్రజలు విశేషంగా తిరిగివస్తున్నారనీ, పౌరపరిపాలన తిరిగి సాగుతున్నదనీ కూడా తెలిపింది. తేజపూర్ లో ప్రజలతిరలింపు వగైరా కొన్ని చర్యలు తీసుకున్నందుకు శ్రీలాల్ బహదూర్ చాలా సంతృప్తిపడినీ. అందోళనను అస్సాము అధికారులకు తెలియజేశారట. తాము వెళ్ళిన ప్రతిచోటా కూడా ప్రజలు చైనా తొలివిజయాలు చూసి ఏమాత్రం కలవరపడబోదనీ చైనా శత్రువు మైదానాలలోకి వచ్చే పరిస్థితులలో పాలా నటానికి సంసిద్ధత తెలిపారనీ శ్రీలాల్ బహదూర్ అన్నారు. అధికారులుకూడా ఎట్టి పరిస్థితులలోనూ తాము తమస్థానాలు వదలిపెట్టి పోరనీ, తేజపూర్ లో జరిగింది ఇంకెక్కడా జరుగరాదని దేశమంతటాగల పౌరపాలకులకు ఉత్తరువులు చేయాలనీ చెప్పారట.

హోంమంత్రి తమ పర్యటనలో అనేకచోట్ల స్కూళ్ళకూ కాలేజీలకూ విద్యార్థులు మామూలుగా వెడుతూండటం చూశారు. బజార్లలో వర్తక వ్యాపారాలు యథావిధిగా జరిగిపోతున్నాయి. చాలామంది శరణార్థులకు డబ్బు బంగారం ఇచ్చారు. రక్షణ తర్వాదు పొందేందుకు తమ తమ చూపారు. గౌహతిలో కొందరు మహిళలు ఆయనను కలుసుకొని ఊళ్ళు వదిలిపెట్టి పోవటం తమకు ఇష్టంలేదనీ, దురాక్రమణ దారులువస్తే పురుషులతోబాటు తామూ వారితో పోరాడితారనీ, తిరిగి పంపు అవసరమైతే ముందు పిల్లలను పంపించి వేయాలిగాని పెద్దలను కాదనీ చెప్పారు.

అస్సాము భద్రత భారతదేశ భద్రతతో ముడిపడివున్నదనీ, ఎటువంటి ఇబ్బంది వచ్చినా జాతి యావత్తూ అస్సాం ప్రజలతో ఏకమై నిలుస్తుందనీ శ్రీలాల్ బహదూర్ ప్రజలకు అభయమిచ్చారు.

కొన్నిచోట్ల జీతీయా ఉద్యమ మంత్రి వాలాంగ్ నుంచి వచ్చిన కొందరికులు కుడారాలలో కాలక్షేపం చేస్తూ వుండటం చూచారు. వారికి తగు సదుపాయాలు ఏర్పాటు అయాయి. ఇట్లా వచ్చినవారిలో నేఫాలోని కొన్ని తెగల వారుకూడా వున్నారు.

తేజపూర్ లో నేఫాలో సైనికచర్యల అధిపతి లెఫ్టినెంట్ జనరల్ కౌల్ శ్రీ లాల్ బహదూర్ ను సందర్శించి మాట్లాడారు.

రక్షణ నిధికి విచిత్ర విరాళం

తిరువేంద్రం, నవంబరు 23: శేరళముఖ్యమంత్రి రక్షణనిధికి తిరువేంద్రంజిల్లాలోని పరంతోడ్‌పద్దగల హరిజనవాడ వాస్తవ్యులిద్దరు ఒక దూడను ఒక గడ్డిమోపును విరాళం యిచ్చారు.

వాటిని వేలం వేయగారు 25 వచ్చింది.

బ్లాకవుట్

జల్‌పైగురిలో మచ్చుకు

జల్ పైగురి, నవం 24: పౌరరక్షణకు ఉద్దేశించిన శిక్షణలో ఒక భాగంగా నిన్న సాయంత్రం పట్నంలో ఒకసారి మచ్చుకు "బ్లాకవుట్" అమలుజరిపారు.

సోవియట్ ఆర్థిక అభివృద్ధి

పథకం రచనకు, కార్యక్రమాల అమలుకు సంఘాలు

మాస్కో, నవంబరు 24: ఆర్థిక రచన-అజమాయిషీ వ్యవస్థల పునర్వ్యవస్థీకరణకు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రసంఘం తీసుకున్న పెక్కు చర్యలను మాస్కో రేడియో నేడు వెల్లడించింది. ఆర్థిక పథక రచనకు ఒక కేంద్ర సంఘాన్ని సృష్టించడం ఈ చర్యలలో ఒకటి. ఈ ప్రతిపాదనను శ్రీ కృశ్చేవ్ చేశారు. ఈ సంఘానికి విస్తృతాధికారాలుంటాయి, తన నిర్ణయాలను అమలు జరిపేందుకు.

ఆర్థిక కార్యక్రమాల అమలుపై ఆరుగురు ఒక పథకంద్వారా జరుగుతుంది. ఇందులో పార్టీ-ప్రభుత్వ ప్రతినిధులుంటారు. మంత్రి మండలికి దీనిని అనుబంధం చేస్తారు.

ప్రాంతీయ ఆర్థిక మండలులకు అధికారాలెక్కువ చేస్తారు. పారిశ్రామిక కర్మాగారాల కంపెనీల, అధికారుల అధికారాలు పెంచే ఒక బిల్లును సుప్రీం సోవియట్‌కు సమర్పిస్తారు

దేశానికి ఇది పరీక్షా సమయం

వరంగల్లు ప్రజలకు గవర్నర్ హితవు

వరంగల్లు, నవంబరు 24: ప్రస్తుత అసాధారణపరిస్థితి భారతదేశానికి పరీక్షాసమయమనీ, ధైర్యం, క్రమశిక్షణ, సమర్థత ఇప్పుడు ఎంతో అవసరమనీ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జనరల్ శ్రీ ఎస్. ఎం. శ్రీ ప్రకాశ్ నేడు ఇక్కడ జరిగిన పౌరసన్మానానికి సమాధానం ఇస్తూ హితవు చెప్పారు.

"మనదాడు దేశం విపత్కరపరిస్థితిని ఎదుర్కొంటోంది. సమర్థతాత్మకంతో రక్షణకార్యక్రమాలను త్వరితగతిని అమలు చెయ్యాలి. ప్రతి వ్యక్తి తన విద్యుక్తధర్మం నిర్వహించాలి. యుద్ధం యుద్ధరంగంలో నే జరుగదు. ప్రతిరంగంలోనూ ప్రజలు కష్టపడి పనిచెయ్యాలి. చైనీయులకంటే అధికమైన క్రమశిక్షణ, సామర్థ్యం భారతీయులకు ఉన్నాయి." అని కూడా వారు తెల్పారు.

ఈ పట్టణంలో భూగర్భ మురుగు పారుదల, మంచినీటి సరఫరా పనులు కల్పించడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోగలదని గవర్నర్ హామీ ఇచ్చారు.

పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఉమారెడ్డి గవర్నరుకు సన్మానపత్రం సమర్పించారు.

జిల్లా రక్షణసంఘం అధ్యక్షుడు శ్రీ శ్రీనివాసాచారి (కలెక్టరు) దేశ రక్షణనిధికి గానుగవర్తకులు 35 బంగారు ఉంగరాలు 4 గాజులు, 8 ముక్కుపుడకలు 8 జతల దుద్దులు సమర్పించారు.

గవర్నర్ ఉపన్యాసాన్ని అనుసరించిన పురపాలకసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ సత్యనారాయణ వందన సమర్పణం చేశారు.

అంతకుమునుపు శ్రీ శ్రీ నగేశ్ పారిశ్రామికవాడను, పాలిటెక్నిక్‌ను సందర్శించారు.

పరిహార్దు ప్రాంతాలను ప్రజలకు వివరించేనిమిత్తం రాజభవన్‌లో ప్రదర్శించిన దేశీపటాన్ని అన్ని జిల్లాల సమాచార కేంద్రాలలోనూ ప్రదర్శించాలనీ ప్రజాసంబంధాల అధికారులచేత వాటిని తెలియచెప్పించాలనీ పత్రికా విలేఖరులు చేసిన సూచనను గవర్నర్ ఆమోదించారు. (స్వ. వి.)

ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కాంగ్రెసువాదులపై కఠిన చర్య

అఖిలభారత కాంగ్రెసు సంఘం నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 24:

దేశంలో కాంగ్రెసు ప్రభుత్వాన్ని, నాయకత్వాన్ని విమర్శిస్తున్న కాంగ్రెసు వాదులపై "కఠినమైన చర్య" తీసుకోవాలని అఖిలభారత కాంగ్రెసు సంఘం నేడు నిశ్చయించిందని తెలియవచ్చింది.

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులు ఆదేశానుసారం, ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరైన సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది. హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ కూడా పాల్గొన్నారు.

సమావేశానంతరం కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. కె. పాత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, కాంగ్రెసు ప్రభుత్వాన్ని నాయకత్వాన్ని విమర్శిస్తున్న కాంగ్రెసువారులకు తీవ్రగులు జారీ కాగలవని తెల్పారు.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సమావేశంలో ప్రసంగిస్తూ, యుద్ధకాలపరిస్థితిలో తమతోపాటు కష్టనష్టాలను పంచుకొనడానికి సంసిద్ధంగా వున్నదన్న భావం అస్సాం ప్రజలకు కలిగించాలనీ, వారికి ధైర్యకర్తలా తోడ్పడాలనీ సూచించారు.

శ్రీ లాల్ బహదూర్, శ్రీమతి ఇందిరాగాంధీ ఇచ్చిన సలహాను పురస్కరించుకొని అస్సాంలో పర్యటించడానికి 40 మంది పార్లమెంటు సభ్యులను బృందాలు బృందాలుగా పంపాలని సమావేశం నిశ్చయించింది. తీరుఅక్కడి పరిస్థితిని పరికించి, ప్రజలకు ధైర్యప్రోత్సాహం చేస్తారు. గౌహతిలో గానీ, మరొకచోట గానీ అఖిలభారత కాంగ్రెసు సంఘం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటవుతుంది.

సమావేశానికి బెంగాల్, ఒరిస్సా, బీహార్, అస్సామ్, కేరళ రాష్ట్రాల ముఖ్యమంత్రులు తప్ప మిగతా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు.

రక్షణ సంఘాలలోనూ, పౌర సంఘాలలోనూ కాంగ్రెసు సంస్థ, ప్రజలు నిర్వహించదగు పాత్రనుగూర్చి చర్చించడంతోపాటు కాంగ్రెసు అధ్యక్షుడు ఈ సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

ఈ సంఘాలలో కాంగ్రెసువాదులు ప్రముఖమైనపాత్ర నిర్వహించాలనీ, ఇది లేకపోతే తమంతతామే ఆ సంఘాలు చేసేపనులు చెయ్యాలనీ సమావేశం నిశ్చయించింది. సరిహద్దు ప్రాంతాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కాంగ్రెసు కార్యకర్తలను ఆదేశించారు. సరిహద్దులలో కమ్యూనిస్టు ప్రాచారం సాగుతోందనీ, కాంగ్రెసు కార్యకర్తలు అట్టి ప్రచారాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనీ సమావేశం కోరింది.

రక్షణ సంఘాలలో పార్టీ దృక్పథం అనుసరించేందుకు ప్రయత్నించరాదనీ, స్వప్రయోజనాల సాధనకు ప్రస్తుత పరిస్థితిని ఇతరులు వినియోగించుకోకుండా చూడాలనీ సమావేశం తీర్మానించింది.

యుద్ధ కృషికి తోడ్పడటమే రక్షణ సంఘాల విధి కాని, ప్రభుత్వాన్ని విమర్శించడం కాదనికూడా సమావేశం అభిప్రాయపడింది.

రక్షణ అధికారులతో బ్రిటిష్ అమెరికన్ ప్రతినిధివర్గాల చర్చ

ఆయుధాల సప్లయి సమన్వయానికి ప్రయత్నం: నెహ్రూతో బ్రిటిష్‌మంత్రి చాండీస్ సమాలోచన

న్యూఢిల్లీ, నవంబరు 24:

భారతప్రభుత్వ అధికారులతోను, మంత్రులతోను అమెరికన్, బ్రిటిష్ ప్రతినిధివర్గాలు నేడుకూడా సమావేశాలు జరిపారు. శ్రీ ఆవెరల్ హారిమన్, శ్రీ డంకన్ శాండీస్ ఈ చర్చలలో పాల్గొన్నారు. భారతదేశ రక్షణావసరాలకు తమ దేశాలు ఏవిధంగా తోడ్పడగలిగేదీ వివరంగా చర్చించారు.

ప్రధాని శ్రీ నెహ్రూను ఈగ్రత్రి శ్రీ శాండీస్ కలుసుకున్నారు. అంతకు మునుపు రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణను బ్రిటిష్ హైకమీషనరు శ్రీ పాల్ గోర్ బూత్ సంప్రతించారు.

శ్రీ హారిమన్ ఈరోజు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవన్‌ను కలుసుకుని మాట్లాడారు. తరువాత ఆర్థిక-రక్షణ సమన్వయ శాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారితో విశేషాంక కార్యదర్శి శ్రీ యం. జి. దేశాయితో మాట్లాడారు.

అమెరికా సేవాని జనరల్ పాల్ అడమ్సు, భారత సైనికబలాల ప్రధానాధికారి లెఫ్టి. జన. శ్రీ జె. యన్. చౌదురిని కలుసుకుని చర్చించారు.

భారతదేశంలో తమపని ముగించుకున్న పిదప శ్రీ ఆవెరల్ హారిమన్ పాకిస్తాన్ వెడతారని తెలిసింది. పాశ్చాత్య ఆయుధాలను భారత్ కమ్యూనిస్టులు చెలరేగించబడిన భయవందేళాలను తొలగించి కాశ్మీరు విషయంలో ఈక్లిష్ట సమయంలో త్వరపడి ఏమీచేయ వలదని ఆయనకు చెప్పడమే ఈ ప్రయాణం లక్ష్యంగా భావిస్తున్నారు.

శ్రీ డంకన్ శాండీస్‌కూడా పాకిస్తాన్ సందర్శించ నున్నారు.

ఎరువుల పంపిణీకి కొత్త పథకం

రాష్ట్ర వ్యవసాయ మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 23: రాష్ట్రంలోని జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలకు పరపతిమీద సరుకు అప్పగించే పద్ధతిని, రసాయనిక ఎరువులు సరఫరాచేసే విషయం పరిశీలించడానికి వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి అధ్యక్షతను నిన్న ఇక్కడొక సమావేశం జరిగింది.

సమావేశానికి వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. బి. లాల్, సహకారసంఘాల రిజిస్ట్రార్ శ్రీ జి. చంద్రశేఖరం, సంయుక్త రిజిస్ట్రార్ శ్రీ కె. సూర్యనారాయణ, వ్యవసాయ శాఖ సంయుక్త డైరెక్టర్ డా॥ టి. వి. రెడ్డి, వ్యవసాయశాఖ ఉప కార్యదర్శి శ్రీ సయ్యద్ ఘులామ్‌రసూల్, ఆహారశాఖ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టరు ఆంధ్రరాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు.

జిల్లా మార్కెటింగ్ సహకార సంఘాలన్నిటికీ కొన్ని పరతులకు లోబడి పరపతిమీద సరుకు అప్పగించే పద్ధతిన రసాయనిక ఎరువులు సరఫరా చెయ్యాలని ప్రభుత్వం నిశ్చయించిందని మంత్రి, సంయుక్త కార్యదర్శి తెల్పారు. ఈ విషయమై ఉత్తరువులు జారీ చేసేముందు జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల అధ్యక్షుల అభిప్రాయాలు తెలుసుకోవటం వాంఛనీయమని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు.

రైతులకు పకోలలో ఎరువులు లభింపజేసి, ఆహారోత్పత్తిని అధికం చేయడానికి, సహకార మార్కెటింగ్ సంఘాల ఆర్థిక పరిస్థితిని బాగుపరచడానికి ఈ ఏర్పాట్లు చేస్తున్నట్లు కూడా సభ్యులకు స్పష్టం చేశారు.

ఈ కొత్త పథకంక్రింద జరుగబడిన పనిమీద ఆజ్మాయిషీ చేసేందుకు ప్రతి జిల్లా సహకార మార్కెటింగ్ సంఘానికి ప్రత్యేకంగా సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్‌ను నియమించటం జరుగుతుందనీ, ఇందుకు ఆయ్యే ఖర్చులను ఎరువుల సబ్సిడీనిధి భరిస్తుందనీ, మార్కెటింగ్ సంఘాలకు ఖర్చు ఉండదనికూడా వివరించారు.

వివిధ జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల అధ్యక్షులు ఏకగ్రీవంగా పథకంపట్ల హర్షం వెల్లడించారు.

శ్రీ విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ, పొరుగు రాష్ట్రంలోవలె ఈ పనిని మార్కెటింగ్ సమాఖ్యకు అప్పగించే విషయం పరిశీలించవలసిందని మంత్రిని కోరారు.

దేశరక్షణ నిధికి వివిరిగా విరాళాలు సేకరించవలసిందని మంత్రి సహకార సంస్థల కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

రాంబిల్లిలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటు

ప్రభుత్వ ఉత్తర్వు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, అమ్యతపురం పంచాయతీసమితిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాంబిల్లిలో నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ ఉత్తర్వులిచ్చింది. ఈ ఉత్తర్వులు, పై కేంద్రం విషయమై పట్టాల్లో కొంచెం ఇంచుమించు రాజకీయంగా రేగిన వివాదం సమసిపోయినట్లే.

చైనీయులు మళ్లీ దాడి చెయ్యవచ్చు

జనరల్ దాపేంద్ర సింగ్‌జీ వ్యాఖ్య

మెహసానా, నవంబరు 24: చైనీయులు మళ్లీ దాడిచేసే అవకాశం లేకపోలేదు కాబట్టి భారతదేశం ఆత్మరక్షణం ఉంచుకోవలసినదని మాజీ సైన్యాధిపతి జనరల్ రాజేంద్రసింగ్‌జీ చైనీయుల యుద్ధవిరమణ ప్రతిపాదనలకు వ్యాఖ్యానిస్తూ హెచ్చరించారు.

ఢిల్లీలో రేపు జరుగనున్న జాతీయరక్షణ మండలి సమావేశానికి హాజరయ్యేందుకు ఈ పట్టణంలోనుగల ఆయన ఈ హెచ్చరిక చేశారు. పరిస్థితుల ఇబ్బందులవల్ల నో, గమ్యస్థితి దిశల్లనో చైనీయులు వెనకటం విరమించి ఉంటారని తాము అనుకుంటున్నట్లు చెప్పారు.

దురాక్రమణ దారులను ఎదుర్కొనే సామర్థ్యం భారతదేశానికి కలదనీ, కాని జాగరూకతతో వుండటంలో వలె "చీనీయులు లాగ లక్షలమందితో చైనా సైనికులు దాడిచేయటంలో భారతీయులు వెనక్కు తిరగవలసి వచ్చిందనీ తెల్పారు.

అస్సాంపరిస్థితి పరిశీలన

40 మంది పార్లమెంటు కాంగ్రెస్ సభ్యుల ప్రయాణం

న్యూఢిల్లీ, నవంబరు 24: పరిహార్దు రాష్ట్రమైన అస్సాంలో పరిస్థితి ఏవిధంగా ఉన్నదీ పరిశీలించే నిమిత్తం సుమారు 40మంది పార్లమెంటు కాంగ్రెస్ సభ్యులుకొద్దిరోజుల్లో అస్సాంకు బయలుదేరుతున్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య సోమవారంనాడు అస్సాంకు వెళుతున్నారు.

భారత్‌కు అమెరికా ఆయుధాలు:

పాక్ విషప్రచారానికి వాషింగ్టన్‌లో తీవ్ర నిరసన

న్యూయార్క్, నవంబర్ 24: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్, విదేశాంగమంత్రి శ

రష్యాసహాయం ఆశ అడుగంటినట్లే

రాజాజీ ప్రకటన: ఏకపక్ష యుద్ధవిరమణను అంగీకరించడం వివేకవంతంకాదు

మద్రాసు, నవం 23: చైనా ఏకపక్షంగా ప్రకటించిన యుద్ధవిరమణను అంగీకరించడం వివేకవంతం కాజాలదు. చైనా ప్రకటన ఫలితంగానయం తీసుకునే రక్షణ చర్యలు, శత్రువును గెంటివేసేందుకు తీసుకునే చర్యలు ఏ విధంగానూ మందగించరాదు. శత్రువును కొత్తగా పట్టుకొన్న స్థానాలను వదిలపరచుకోవద్దు. ఇటీవల కోల్పోయిన స్థానాలు తిరిగి ఆక్రమించుకునేందుకు మనం చేస్తున్న ప్రయత్నాలను ఏమాత్రం సడలించరాదు. ఉభయపక్షాలవారు కాల్పులు జరగించకుండా ఉన్న స్థితికి మన ప్రయత్నాలు మనము కొనసాగిస్తూనే వుండాలి. అని శ్రీ రాజగోపాలాచారి పేడక్కడ చెప్పారు.

రాజాజీ యింకా యిలా అన్నారు: శాంతికోసం నిష్కపటమైన చర్యలు తీసుకుంటేవార్తిం చాలి. కొనియుద్ధంలో తరచుగా వ్యూహాలు మారాలు శాంతి బురఖాను ధరిస్తాయి. ప్రభుత్వం జాగ్రత్తగా వుండడం మంచిది.

చైనాతోటి తగవు శాశ్వతమైన దనుకోవడం అవివేకమే అవుతుంది. నేడిది పరిహార్దుల విషయమూత్రమే. కాని యిందువల్ల ఒకటి స్పష్టపడింది. ఆసియాలో శాంతిరక్షణకు, ఆసియాదేశాల స్వాతంత్ర్యస్థిరతకు సమాన సైనిక శక్తి నిర్మాణానికి విధానాన్ని పెద్దఎత్తున మార్చుకోవడం.

రష్యా మనకు సహాయపడదనేది యిప్పటికే స్పష్టపడి వుండాలి. కృశ్చేవ్ అందుకు యిష్టపడటము లేదు. ప్రయత్నించడమూ లేదు. ఈ రోజున చైనా కృశ్చేవ్‌ను "రివిజనిస్ట్" అనిదిడేసే, రష్యా మనకు ఏ కొంతైనా సహాయం చేసినా చైనా రష్యాను నీచంగా పిలుస్తుంది. రష్యాతో చైనాకు పడకుండా వున్నాది గనుక నే మనము రష్యా సహాయానికి ఎదురు చూడటం యికచైనా కూడుకోవాలి.

దక్షిణ ఆసియా సరిహద్దులలో, ముందు మెళకువలతో పాశ్చాత్యులతో కలసి రక్షణకు శత్రువుపై దెబ్బతీయడానికి చర్య తీసుకోనకపోతే "తటస్థ" మనడానికి యింకేమాత్రం అర్థమంటూ వుండదు. హంగేరి, కెరాన్ వేకియాలు రష్యా క్రిందకు లాక్కొబడినట్లే, దక్షిణ ఆసియాసుకూడా చైనా స్వాధీనం చేస్తుంది.

దక్షిణ ఆసియాలో విప్లవంలాంటి దానిని కల్పించి శత్రువుకు సహాయపడేందుకు తగినంతమంది శత్రువులున్నారు. గనుక మనం ముందుగా మేల్కొనాలి.

పాశ్చాత్యదేశాలతో రూఢి అయిన మైత్రిని ఏర్పరచుకోవాలి. వారినుండి మనం ఆయుధ సహాయం పొందాలి. అంతేకాదు తీరాలదు. మనంకూడా వారికి స్నేహపద్ధతులను, సైనిక మర్యాదలను యివ్వాలి. దీనిపైనే ఆసియాలో ప్రజాస్వామ్య భవిష్యత్ ఆధారపడి వుంటుంది.

చైనా ప్రతిపాదనలు

లోక్‌సభసభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 23: చైనా యుద్ధవిరమణ ప్రతిపాదనలు దగా కోరువి. కనుక ప్రభుత్వం వాటిని అంగీకరించరాదని, సైనికులు తిరిగి ముందున్నపరిస్థితి మళ్ళీ ఏర్పడితేగాని సంప్రతింపులకు దిగరాదన్న వైఖరిని కట్టుబడివుండాలని నేడు మళ్ళీ లోక్‌సభలో కొందరు సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వానికి అవసరాధికారాలను ఇచ్చే భారతి రక్షణబిల్లుపై మాదవశర్మ కొనసాగిన చర్చలో పాలొంటూ (కి పేంబురావా (పి. ఎస్. పి.) చైనా తాజా ప్రతిపాదనలు బాగున్నవి పనే నిర్ధారించకటి దశలోనూ, పార్లమెంటులోనూ కూడా ఏర్పడుతున్నదనీ ఇది రక్షణకృషికి ప్రతిబంధకం కలిగిస్తుందనీ అన్నారు.

దాదాపు ప్రతిసభ్యుడు కూడా ఈ అగపరాధికారాలు దుర్వినియోగం కాకుండా వుంటాయనే ఆశ వెల్లడించారు. కాని స్వతంత్రపార్టీ సభ్యుడు వరసింహారెడ్డి మాత్రం, పహకారసే ద్యాన్ని బలవంతాన అమలుజేసేందుకు ఈబిల్లు ఉపయోగింపబడవచ్చునన్న భయం వెల్లడించారు. జాతీయరక్షణ మండలిలో కాంగ్రెసేతర ప్రముఖులకు స్థానం ఇవ్వకపోవటం విచారకరమని శ్రీ బి. ఎస్. మండలే అన్నారు.

యుద్ధానికి సిద్ధం

రాష్ట్రపతికి లోక్‌సభ సభ్యుల సంయుక్తలేఖ

న్యూఢిల్లీ, నవంబరు 23: చైనా దురాక్రమణదారులతో పోరాటం జరపటానికి తమ అకుంఠితసహాయాన్ని, వ్యక్తిగత సేవలను అందజేస్తామని తెలియజేస్తూ నేడు 39 మంది లోక్‌సభ సభ్యులు నేడు రాష్ట్రపతికి సంయుక్తంగా లేఖ వ్రాశారు.

అవసరమైతే యుద్ధరంగానికి వెళ్ళటానికి కూడా తాము సిద్ధమైనవారు వెల్లడిచేశారు.

రక్షణనిధికి పంపే మనిఆర్డర్లు

రు. 600 పరిమితి నడిలింపు

న్యూఢిల్లీ, నవంబరు 23: ప్రతి మనిఆర్డరుకు రు. 600 ఉన్న గరిష్ఠ పరిమితిని, జాతీయ రక్షణనిధికిపంపే మనిఆర్డర్లకు సడలించారు. అధికారులు నేడొక ప్రకటన చేశారు.

ఈ మనిఆర్డర్లకు మనిఆర్డర్ కమిషన్ వసూలు చేయరు.

వరదయ్యపాలెం హైస్కూలు ఉపాధ్యాయి, విద్యార్థుల విరాళం

చిత్తూరు, నవంబరు 18: వరదయ్యపాళెం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయసిబ్బంది, విద్యార్థులు కలసి దేశరక్షణనిధికి రు 160 లు నేడు పంపారు. మరికొంత మొత్తం త్వరలో వసూలైన వెంటనే రెండవదఫాగా పంపనున్నారు.

దురాక్రమణనుండి రక్షించే నెపంపై

పాకిస్తాన్‌తో నిర్యుద్ధసంధికి చైనా సంసిద్ధత

సైనికకూటాల్లో ఉన్నా పర్వాలేదటు: కరాచీ పరిశీలన: అమెరికా ఆందోళన

రావల్పిండి, నవంబర్ 24:

పాకిస్తాన్‌తో నిర్యుద్ధపడంబడిక చేసుకోడానికి చైనా సంసిద్ధతను తెలియపరచడమేకాక దురాక్రమణనుంచి రక్షించేందుకుకూడా ప్రతిపాదన చేసినట్లు "డాన్" ప్రకటించిన వార్తను ధృవపరచడానికిగాని, అటు త్రోసిపుచ్చడానికిగాని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ మహమ్మదాలీ సమ్మతించలేదు.

చైనానుంచి ఇటీవల వేరిన పంపేశాలలో పై ప్రతిపాదనలు కలవని తెలుస్తున్నది.

ఆగ్నేయ ఆసియా రక్షణవ్యవస్థలోను, పశ్చిమ ఆసియా రక్షణవ్యవస్థలోను పాకిస్తానకు పభ్యుత్వం వున్నప్పటికీ పై ప్రతిపాదనల కిది ప్రతిబంధకం కాబోదనికూడా చైనా విశదపరచిందట.

పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కె. దెహ్లావి విలేఖరులతో ముచ్చటిస్తూ తమకు చైనానుంచి అట్టి ప్రతిపాదనలు చేరివుంటే ప్రభుత్వం వాటిని తప్పక పరిశీలించగలదన్నారు.

అయితే మీకట్టి వర్తమాన అందలేదా? అని ఒక విలేఖరి ప్రశ్నించగా "అందినదని నేను చెప్పలేదు" అని శ్రీ దెహ్లావి జవాబిచ్చారు.

పెకింగ్ పై ప్రతిపాదనలు చేసినమాట వాస్తవమని, పాకిస్తాన్ ప్రభుత్వం వాటిని పరిశీలిస్తూ వున్నదని విశ్వసనీయమైన పార్లమెంటరీ వర్గాలు చెబుతున్నవి.

చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై ఆహ్వానం ఆమోదించి శ్రీమహమ్మదాలీ త్వరలో చైనా సందర్శించబోతున్నారు.

చైనా ప్రతిపాదనకు "డాన్" 24 వ తేదీ పత్రికలో ప్రముఖంగా ప్రకటించింది.

అమెరికావర్గాల ఆందోళన

చైనా కమ్యూనిస్టుల వ్యామోహంలో పాకిస్తాన్ పడిపోయి నిర్యుద్ధ పడంబడికపై చేయవాలకు చెయ్యిచ్చి వేసుంటే మేమని అమెరికనీయవర్గాలు ఆందోళన చెందుతున్నట్లు వాషింగ్టన్ నుంచి వార్త అందింది.

చైనా పాకిస్తానల మధ్య ఒకవేళ నిర్యుద్ధ పడంబడిక జరిగినట్లయితే కమ్యూనిస్టు సేనలు చుంబిలోయనుండా త్రోసుకుపోయి అస్సాం, ఈశాన్య పరిహద్దు ప్రాంతాల నూర్నాన్ని ఛేదించడం సులభమౌతుంది

సేనాని మంతనాలు

జనరల్ ఎన్. ఎస్. రజా చైనా అధికారులతో సంప్రతింపులు సాగిస్తూవున్నారు. చైనా-భారత్ పరిహద్దు సంఘర్షణలతో చైనా-పాకిస్తాన్‌లమధ్య పొరు జరగదనే హామీని పొందడానికి ఆయన తెగ ప్రయత్నిస్తున్నారు.

అయూబ్ ఖాయి అభాండం

అయూబ్ ఖాన్ సోదరుడు, ప్రతిపక్షం వాయకుడు అయిన సర్దార్ బహదూర్ ఖాన్ నేడొక ప్రకటనచేస్తూ భారత్-చైనా పరిహద్దు స్వల్ప సంఘర్షణను ప్రపంచ యుద్ధంగా అమెరికా ప్రజ్వరిల్లజేస్తున్నదని ఆరోపించారు.

భారత్‌కు ఆయుధ సహాయం ఫలితంగా పాకిస్తాన్ తన వైదేశికనీతిని మార్చుకొని, "సెంటో" "సీటో"లనుండి తన రక్షణ ఏర్పాట్లనుంచి వైదొలగితటస్థ విధానం అవలంబించాలని సూచించారు.

"కమ్యూనిస్టు లయ్యేది, కాపిటలిస్టు లయ్యేది అన్నిదేశాలతో సఖ్యతే మన లక్ష్యం కావాలి" అని ఆయనఅన్నారు.

1959 లో లడక్ పై భారత్-చైనాతో సంభాషించారన్న పాకిస్తాన్ యిప్పుడు చైనాతో భారత్ సంప్రతింపులు జరపక పోవడాన్ని విమర్శించడం పాకిస్తాన్‌రంగు ఫిరాయించిందనడానికి నిదర్శనమని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

పాకిస్తాన్‌లో చైనా రాయబారి టంగ్ కుయు జరిపిన ఒకగోష్ఠి ఆధారంగా "డాన్" చైనా ప్రతిపాదనలపై వార్త ప్రకటించింది.

చైనా పాకిస్తాన్ సంబంధాలలో కొత్త ఘట్టం ఆరంభమైందని, సహకార సుహృద్భావాలు పెంపొందుతున్నవని కూడా "డాన" ప్రకటించింది.

చైనా పాకిస్తానల మధ్య వాణిజ్య సంబంధాల వృద్ధికికూడా రాయబారి మంతనాలు జరుపుతున్నారు.

కరాచీలో శాంతి భద్రతల రక్షణకై ఊరేగింపులు ప్రదర్శనలు నిషేధించారు.

మద్రాసులో కొత్త టెలిఫోను మార్గాలు

మార్చినాటికి 5 వేలు ఏర్పాటు

మద్రాస్, నవంబరు 24: త్వరలోనే మాంబలము కేంద్రములో - ఆసియాలో ప్రప్రథమముగా - మామూలు రకము ఆటోమాటిక్ ఎక్స్‌ఛేంజ్ 5 వేల మార్గాలలో అమర్చబడుతుందని టెలిఫోను డిస్ట్రిక్టు మానేజరు శ్రీ వి. ఆర్. వేణుగోపాల్ నేడు ఇక్కడ చెప్పారు. ఇందుకు అవసరమైన పరికరాలను ప్రపంచ బ్యాంకుద్వారా సేకరిస్తారని చెప్పారు.

శ్రీ వేణుగోపాల్ ఇవాళ సాయంత్రము ఉత్తరమద్రాస్‌లోనికల్ మండపములో 900 మార్గాల కొత్త టెలిఫోను కేంద్రమునకు ప్రారంభోత్సవము జరిపారు. ఈ కేంద్రము ప్రమాణమును 3 వేల మార్గాలకు హెచ్చిస్తారు.

దక్షిణ మద్రాస్‌కు మంచినీటి వసతి

మద్రాసు, నవంబరు 24: కోడంబాక్కం, త్యాగరాజనగర్, సైదాపేట, పాతమాంబళం, గిండి, అడయార్ లకు, రాయపేట, మైలాపూర్‌లలో కొన్ని ప్రాంతాలకు మంచినీటి వసతులను అధికంగా కల్పించేనిమిత్తం ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని మద్రాసు ప్రభుత్వం మంజూరు చేసింది.

ఈ కార్యక్రమ నిర్వహణకు 59 లక్షల 34 వేల రూపాయలు ఖర్చు అంచనా వేసి మంజూరు చేశారు.

ఈ ప్రాంతాలకు మంచినీటి సరఫరా చేయడానికి త్యాగరాజనగర్‌లో ప్రకాశ మొదలియార్ రోడ్డు ప్రాంతంలో ఒకచోట భూగర్భ తొట్టెకొన్ని నిర్మిస్తారు.

టిటో రష్యా ప్రయాణం

వచ్చేనెల మొదటివారంలో

బెల్‌గ్రేడ్, నవం 24: యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటో వచ్చేనెల ప్రారంభంలో "సెలవరోజు" గడిపేందుకు రష్యా వెడతారు. బహుశః కృశ్చేవ్‌తో ముఖ్యమయిన విధానాల పరించి చర్చించవచ్చు. శ్రీ టిటోవెంట ఆయన భార్య, అనేకమంది అధికారులు వుంటారు. మాస్కో, తదితర నగరాలు సందర్శిస్తారు.

ఎండ్లతరబడి సిద్ధాంత సంఘర్షణ సాగిన పిదప రష్యా-యుగోస్లేవియా సంబంధాలు మెరుగయినవి. శ్రీ కృశ్చేవ్ ఈ ఏడాది ప్రారంభంలో యుగోస్లేవియా వెళ్ళివున్నారు. రెండు నెలలక్రితం రష్యా అధ్యక్షుడు మరొకసారి టిటోను ఆహ్వానించారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ టెండరు నోటీసు

1964 పరీక్షలకు సంబంధించిన తెలుగు, సంస్కృతము, హిందీ, శాఖలలో ఎస్. ఎస్. ఎల్. సి. పాఠ్యపుస్తకములు అచ్చువేయుటకు, దూప్లికేటులో సీలు వేసిన టెండర్లు రిజిస్ట్రారు, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి, వారిచే 1962 డిసెంబరు 15-వ తేదీ సా॥ 4 గంటలవరకు అందుకొనబడును. ఇతర వివరాలు కావలసినవారు రిజిస్ట్రారునకు తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత అడ్రసుగలనిడుపాటి కవరుతో దరఖాస్తు చేసి పొందవచ్చును.

విశాఖపట్నం పోర్టు టెండరు నోటీసు

వ్యాగన్ డంపర్లకు చెందిన రైల్వే లైనులకు కట్టదలచిన గట్లక్రిందఆర్. సి. సి. గొట్టముల కల్వర్టుల నిర్మాణానికై అనుభవము గల కంట్రాక్టర్ల వద్దనుండి నిర్ణీతఫారములలో సీలు వేయబడిన టెండర్లను చీఫ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టు వారిచేత తేదీ 1962 డిసెంబరు 15, శనివారం మధ్యాహ్నము 12 గంటలవరకు తీసుకొనబడును. టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 12-30 కొల్లకు హాజరైయున్న టెండరుదార్ల సమక్షమున టెండరుకమిటీ వారిచేత తెరవబడును.

టెండరుఫారములు, స్పెసిఫికేషనులు పొందుటకు, సెట్టుఒకటికి రు. 2/- వంతున (రెండు రూపాయలుమాత్రమే) ఆఫీసు పనిచేయురోజులలో చీఫ్‌అకౌంటెంటు (పోర్టు)కు చెల్లించి, సదరు రొఖ రసీదును విశాఖపట్నంపోర్టు చీఫ్ యింజనీరుకు పంపు దరఖాస్తుతోజతపరచి పంపి పొందవచ్చును.

పోస్టుద్వారా టెండరు ఫారములు వగైరాలను పంపుగోరు టెండరుదారు ప్యాకింగ్ మరియు పోస్టేజి ఛార్జీల కింద రు. 2/-(రెండు రూపాయలు మాత్రము) అదనముగా చెల్లించవలెను.

ఎస్టిమేటు మొత్తం రు. 4,32,800/-

చీఫ్ ఇంజనీర్,

B/C/107 TE

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయిమెంటు నోటీసు

No. SPO (Staff)/ENGG/62

రాష్ట్రప్రభుత్వము, రైల్వేలు లేక కేంద్రప్రభుత్వ ఇతర సర్వీసులలో రిటైరయి, హామూలు పరతుల క్రింద నరల ఉద్యోగంనకు సమ్మతించగల ఎక్స్ సర్వీస్‌మెన్‌వద్దనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వారి సర్వీసులదొక్క పూర్తి వివరాలు మరియు అనుభవములను తప్పక తెలియపర్చవలెను

వారి సర్వీసులు మరియు అర్హతఇతర సర్టిఫికేట్లను దరఖాస్తుతో జతపరచి శ్రీ జి. ఎఫ్. జి. లోబో, డిప్యూటి చీఫ్ ఇంజనీర్ (జనరల్) ఆగ్నేయరైల్వే, గార్డన్ రీచ్, కలకత్తా-43 వారికేదు నకు వ్రాయుచు తేది 30-11-62 లోగా పంపవలెను.

మీ సేవింగ్స్ బ్యాంక్ కాతాలమీద సాలుకు 3% చక్రవడ్డీని సంపాదించండి

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

టి.డి. కన్నారా, జనరల్ మేనేజర్

ఇచ్చట మీకు సాలుకు 100 చెక్కులు అభించును. ముందుగా తెలుపనక్కర్లేకుండా ఎప్పుడైనా, ఎంత, మొత్తమునైనా మీరు తీసుకోవచ్చును.

భారత్‌కు అమెరికా, బ్రిటన్‌ల సహాయంపై చైనాలో హడలు

హరిమన్, టిల్నీల ఆగమనంతర్వాత పెకింగ్ ఉన్మాదప్రచారం: యుద్ధం పెద్దదవుతుందని బెదిరింపు

హాంకాంగ్, నవంబరు 21: సరిహద్దులో చైనా ప్రారంభం చేసిన దండయాత్రను నిరోధించడం విషయమై చర్చించడానికి, అందుకు తగిన సహాయం చెయ్యడానికి అమెరికానుంచి, బ్రిటన్‌నుంచి ఉన్నత స్థాయి ప్రతినిధివర్గాలు ఢిల్లీకి చేరుకున్న అనంతరంనుంచి చైనా సాగిస్తున్న ప్రచారం మరీ ఉన్మాద ధోరణిలో పడిపోతున్నది. ఈ సహాయం అధికమయితే తన ఆటలు సాగవన్న హడలుతో చైనా, ఇది అంతా అమెరికా 'జోక్యం'గా వర్ణిస్తూ, ఆ జోక్యంవల్ల యుద్ధం పెద్దదవుతుందని పీపుల్సు డెయిలీద్వారా, పెకింగ్ రేడియోద్వారా హెచ్చరికలు, బెదిరింపులు మొదలుపెట్టింది.

అమెరికా జోక్యం కలియనుంటే పరుగు తీవ్రంగా సంపూర్ణయుద్ధానికి దారితీస్తుందని భారతీయుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఆసియావాసులు తమలో తాము యుద్ధంచేయవలసివస్తుందని పీపుల్సు డెయిలీ తన సంపాదకీయంలో వ్రాసింది.

శ్రీ నెహ్రూ అమెరికాకు అమ్ముడుపోతున్నట్లు ఈ పత్రిక "పెకింగ్ రివ్యూ" అనే ఇంకొక పత్రిక విమర్శించాయి.

భారతదేశానికి పెద్దపెట్టున ఆర్థిక, ఆయుధసహాయం చేయుతూవుండటం శ్రీ నెహ్రూ చివరకి తటస్థ సిద్ధాంతం యొక్క ముసుగును తొలగించి వేసినట్టు సూచిస్తున్నదని పెద్దపెట్టున యుద్ధంజరిగే ప్రమాదకరమైన మార్గాన్ని వారు అనుసరిస్తున్నారని పెకింగ్ రేడియో ప్రచారం ప్రారంభించింది.

ఎడింబరో ఉత్సవంలో భారతీయ నర్తకులు

లండన్, నవం 24: ఎడింబరోలో వచ్చే ఏడాది నృత్య సంగీతోత్సవాలు జరుగుతాయి. భారతీయ బృందాలు కూడా పాలొంటాయి. ఉదయశంకర్ బృందం ప్రదర్శనలు, బిస్మిల్లా ఖాన్, రవిశంకర్, జి. రాయణమోహన్, అలీ అక్బర్ ఖాన్‌లపాటక చేరికలు వుంటాయి.

మద్రాస్, నవంబరు 24: దేశీయులో అత్యవసర పరిస్థితి ఏర్పడినందున ఈ సంవత్సరము కుటుంబరియంత్రణ దినము జరుపవలసరులేదని మద్రాస్ ప్రభుత్వమువారు నిశ్చయించారు.

రక్షణ కృషిని బలపత్తరం చెయ్యడానికి చవన్ పథకం

'ప్రతిరాష్ట్రంలో విలీపియా, హోంగార్డులు, స్వచ్ఛంద సైన్యం ఏర్పడాలి'

న్యూఢిల్లీ, నవంబరు 24: చైనా దండయాత్ర దృష్ట్యా దేశాన్ని ఎట్లా సమయత్తం చేయవలసి వున్నదో నూతన రక్షణమంత్రి శ్రీ యశ్వంత్ రావ్ చవన్ నిన్న జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ తాలూకు దేశరక్షణ స్థాయీ సంఘ సభ్యులతో మాట్లాడుతూ వివరించారు.

"చైనాను ఒక్క సైన్యంతో నే ప్రతిఘటించడంతో పరిపోదు. ప్రజలలో ప్రతిఘటనోద్యమాన్ని ప్రబలతరం కావాలి. జాతీయ మిలీషియా స్వచ్ఛంద సైన్యం, హోంగార్డుల బలం మొదలైనవాటినిగూడా నిర్మించుకోవాలి. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలలో ఈ పనులు త్వరితగతిని జరగవలసివుంది" అని శ్రీ చవన్ ఈ సందర్భంలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ తాలూకు ఈ సంఘం సభ్యులు నిన్న నూతన రక్షణ మంత్రికి విందు చేశారు. ఈ సంఘం కార్యదర్శి శ్రీ పరుషోత్తం రక్షణ మంత్రికి స్వాగతం చెబుతూ మాజీ రక్షణ మంత్రిని అభినందించారు.

సభ్యులు ఇట్లా తన్ను సన్మానిస్తున్నందుకు శ్రీ చవన్ వంతోపన్ని తన్నుకుంటేశారు. తాను పెద్ద ఆశలు పెట్టుకు కేంద్రానికి రాలేదని, తక్కువ సమయంలో దేశానికి సేవచేయడానికిమా తమీ వచ్చానని ఆయన వివరించారు.

"ఇక్కడి వాతావరణ భ్రమకొద్దీ తిరిగి వాయదాపాతానికి పోతాను" అన్నారు.

పార్టీ సభ్యులంతా క్రమశిక్షణతో మెలగాలని, క్రమశిక్షణతో ఆలోచించాలని, ప్రధాన మంత్రిని అనుసరించాలని ఆయన ఉద్బోధించారు.

ఈ సందర్భంలో ఆయన పార్టీ సభ్యులకు ఈ సలహా ఇచ్చారు: "పార్లమెంటు సమావేశం పూర్తికాగానే విహారందగు మీమీ నియోజకవర్గాలకు వెళ్ళండి. రక్షణ కృషిని బలపత్తరం చేయండి. ప్రజలకు పరిపాలన అవసరాన్ని సమకూర్చండి."

అత్యవసర పరిస్థితిలో అధికోత్పత్తికి మిగులు రాష్ట్రాలమధ్య సహకారం

ఆంధ్ర, మధ్యప్రదేశ్‌ల ఆమోదం: సహకార వస్తువిక్రయశాలల స్థాపనకు 10 కోట్ల కేటాయింపు

న్యూఢిల్లీ, నవంబరు 24: అఖిలభారత కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ స్థాయీ సంఘం తాలూకు ఆంధ్ర, మధ్యప్రదేశ్ సంఘాలు నిన్న సమావేశమై దేశంలోని అత్యవసర పరిస్థితిని పురస్కరించుకొని ఆహారోత్పత్తిని, వ్యాపసాయికోత్పత్తిని అధికంచేయవలసిన అవసరాన్ని గురించి చర్చించాయి.

ఆంధ్రప్రదేశ్ స్థాయీ సంఘం మిగులురాష్ట్రాలు ఈ విషయంలో పరస్పరం సహకరించుకుంటూ పని చేయవలసివున్న అవసరాన్ని ఆమోదించింది.

ఈ సందర్భంలో జరిగిన చర్చలలో ఈ సంఘంలోని ఉభయరాష్ట్రాల సభ్యులు కమ్యూనిస్టులు, వారి పార్టీ పత్రికలు చైనా ప్రతిపాదనలను గురించి సాగిస్తున్న గూఢ ప్రచారాన్ని గూర్చి జరించి, ఈ ప్రచారంద్వారా వారు ప్రజలను తప్పుదారులో పట్టించడానికి ఎట్లా ప్రయత్నిస్తున్నదీ వివరించారు.

పరిస్థితులు ఇట్లా వున్నంగుపల్ల భారతప్రభుత్వం కమ్యూనిస్టులను రక్షణ నిబంధనలక్రింద నిర్బంధంలో పెట్టడాన్ని వీరు హర్షించారు.

"ఇంతమాత్రం చాలదు. ప్రభుత్వం ఈ కమ్యూనిస్టులు, కమ్యూనిస్టు పానఘాతిపరుల కార్యకలాపాలను అప్రమత్తంగా ఒక కంటితో కనిపెడుతూ వుండాలి." అని ఈ గెంరు సంఘాలోని సభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

సమాజవికాసము సహకార కార్యక్రమాలకు సంబంధించిన స్థాయీ సంఘంలో మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా ఆ కార్యక్రమాలకు సంబంధించిన మొత్తం లభ్యతలు 1/3 వంతు కోతపడినాయని కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే వివరించారు.

సహకారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎస్. డి. మిశ్రా మాట్లాడుతూ, దేశంలో సహకారసంఘాల స్థాపనకు జరుగుతున్న ప్రయత్నాలనుగూర్చి వివరించి, సాధ్యమైనప్పుడు ఈ సంఘాలు ప్రభుత్వ వ్యాపారసంస్థ సహాయం కూడా పొందుతుందని, ఈ కార్యక్రమాల నిర్వహణకు 10 కోట్ల రూపాయలు కేటాయింపబడినాయని కూడా ఆయన తెలియజేశారు.

రక్షణనిధికి రు. 25 లక్షలు

(అంగోపతి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 24: ఆంధ్రప్రదేశ్ ఇంతవరకు జాతీయరక్షణ నిధికి రు 25 లక్షల వగరు, 35 గ్రాము లబంగారాయి ఇచ్చినట్లు ప్రభుత్వప్రతినిధద్వారా తెలుస్తున్నది.

ఇదిగాక తిరుమల - తిరుపతి దేవస్థానము 10,000 తులాల బంగారము, సింహాచలం దేవాలయం 5000 తులాల బంగారమును బాండ్లలో పెట్టుబడి పెట్టివున్నారు. ఇంకొక వెల్లాళ్ళలో రసూల్లు శ్రీగురుకలదనీ, ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ఏ యితర రాష్ట్రానికి తీసిపోదని ఆ ప్రతినిధి అన్నారు.

లోగడ ఇచ్చిన రు 10 వేలుగాక ఇంకొక లక్షరూపాయలు రక్షణనిధికి ఇవ్వాలని సింగరేణి గనుల డైరెక్టర్లు నిర్ణయం చేయనున్నట్లు, ఆదేవిధముగా కైలాం బొక్కారఫాక్టరీకూడా ఇంకొక లక్షరూపాయలు ఇచ్చినగు 15 వేలుగాకమరింత మొత్తము ఇవ్వగలరని చెప్పారు.

ప్రాంతీయ సైన్యములో సాకా విభాగానికి తప్ప సైన్యములో చేరటానికి రాష్ట్రంలో ప్రోత్సాహం ఎక్కువగా కనిపిస్తోందన్నారు.

చుసూల్‌పై దాడిలో ఒక చైనీస్ పటాలం హతం

న్యూఢిల్లీ, నవంబరు 23. ఈనెల 18 తేదీన లడఖ్‌లోని చుసూల్ సమీపాన భారతి పహరాలపై దాడిచేసిన రెండుచైనా బెటాలియన్లలో దాదాపు పదభాగం హతమయినట్లు గాయపడినట్లు జరిగిందని ఇప్పుడు తెలియవచ్చింది.

సరిహద్దు పరిస్థితిలో మార్పేమీ లేదు

న్యూఢిల్లీ, నవంబరు 23: భారతి చైనాసరిహద్దులలో చెప్పదగిన వార్త ఏదీ లేదని తెలిసింది. పండలకు దక్షిణంగా కొద్ది మైళ్ళ ఇవతలగా తన్నివ్వలో భారతీయ సైన్యం తమ స్థానాలను బలపరచుకుని వున్నదని అధికారప్రతినిధి నేడు చెప్పారు. భారతి సైన్యం కక్షి పాగేరు వున్నది.

మద్రాసులో కలరా

195 వేల మందికి టీకాలు

మద్రాసు, నవంబరు 23: ఇంతవరకు మద్రాసులో కలరా తిరిగిలేటు అనుమానమైన మరణాలు సంభవించినవారి సంఖ్య 6226 మాత్రమేనని తెలుస్తున్నది.

ఇందులో కలరా లక్షణాలు 404 మందిలో కన్పించాయి. 218 మంది చనిపోవటానికి భయపడి చేరారు.

ఈ మొత్తంలో 318 మంది చిత్తూరు జిల్లా నుంచి వచ్చారు.

మద్రాసులో కలరాసమయం కన్పించిన మొదటిరోజుల్లో ఇంతవరకు 195వేల మందికి కలరాటీకాలు వేయబడినట్లు కార్పొరేషన్ ఆరోగ్యాధికారి ప్రకటించారు.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిస్తే, మీ సరియైన చర్యను గురించిస్తే మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పువ్వుము పేరునూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగ విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మానవారీగా వ్రాసి రు. 1.25 న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు వ్రత్యేకం). దుష్ట గ్రహము లేవైనా ఉన్న శాంతివిధానం తెలుపగలము. వివరములు మాపూచీపైన పంపబడును. మా భోగట్టా పట్టిగా లేనివిడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AP), JULLUNDUR CITY.

గాలిదూరకుండా ప్యాకుచేసి, అందంగా చేసి, మీ అమ్మకమును వృద్ధి చేసికొనండి

ట్రేయాన్స్ ట్రియోఫేన్

TRAYONS

ట్రియాన్స్ ట్రియోఫేన్ అద్భుతమైన ఆధునిక ప్యాకింగు వస్తువు. ఇది మీ వస్తువులకు చెమ్మ అంటనీయకుండా చేయును. ట్రియాన్స్ ట్రియోఫేన్‌తో మీరు తయారు చేసిన సామగ్రిని ప్యాకింగు చేసినయెడల అది క్రొత్తదనం కలిగియుంటూ, కంటికి కనబడుతూంటుంది. ట్రియాన్స్ ట్రియోఫేన్ 96% భాగం స్పష్టపరుస్తూంది.

స్టాకిస్టులు:

రేయాన్ ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్

61, సంబుదాస్ వీధి, మద్రాసు-1

బ్రాంచీలు:

ఫోన్ 3253 తంతి 'CELYARN' — ఫోన్ నెంబరు 21641 తంతి 'CELYARN'

ఫోన్ 2598 తంతి 'CELYARN' — 68/416, మెయిన్‌రోడ్, సెంట్రల్, సేలం.

ఫోన్ 3441 తంతి 'RAYONS' — 114/A, థిర్డ్ మెయిన్ వీధి, మదురై.

యునైటెడ్ ఇండియా పర్చేసింగ్, అనుమాన లేదు. ఇయంబుత్తూరు.

అరెస్టులపై కమ్యూనిస్టుల చర్చ

29 న సమావేశం ఏర్పాటు

న్యూఢిల్లీ, నవం

క్రీడారంగం

రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ ఫైనల్:

ఆంధ్రప్రదేశ్ పోలీస్, ఈస్ట్‌బెంగాల్ పోటీ "డ్రా"

బొంబాయి, నవంబరు 24 నేడిక్కడ రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు ఫైనలులో ఆటకాలం చాలును నిమిషాలు ముగియనున్నంతవరకు ఒక గోలు వెనుకంలోవున్న ఈస్ట్‌బెంగాల్ (కలకత్తా) ఆంధ్రప్రదేశ్ పోలీసుకు (హైదరాబాద్) వ్యతిరేకంగా గోలు చేసి పోటీ "డ్రా" చెయ్యకలిగింది.

ఆట మొదటిభాగం 22వ నిమిషంలో ఆంధ్ర ఇన్‌సైడ్ లెఫ్ట్, కెప్టెన్ జాల్ఫీకర్ ఒక గోలుచేశారు. తదనంతరంకూడా ఈస్ట్‌బెంగాల్ విజయం తథ్యమనిపించింది. కాని పోటీకాలం ముగిశాలను నిమిషాలలో ముగియనున్నదనగా కలకత్తా జట్టు సెంటర్ బ్యాక్ అరుణ్‌ఘోష్ కార్నర్‌కిక్ ఫలితంగా వచ్చిన బంతిని తలతో కొట్టి, గోలుచేసి ఆటనిలిపి సూర్పివేశారు.

ఆంధ్రజట్టులో క్రింది ఆటగాళ్ళు కలరు:

వలీం, మొయిన్‌అహమ్మద్, పాలే (జానియార్), కలీం, నయీం, ఎడ్వర్డ్, అఫ్జాల్, అఫరీ, యూసఫ్‌ఖాన్, జాల్ఫీకర్, మహమ్మద్ యూసఫ్.

మైసూర్ దృఢస్థితి: ఆంధ్రతో క్రికెట్ పోటీ

బెంగుళూరు, నవంబరు 24: నేడిక్కడ ఆంధ్ర-మైసూరు మధ్య ప్రారంభమైన రంజీట్రోఫీ జాతీయ క్రికెట్ దక్షిణమండలం నాకౌట్‌లో మైసూర్ మొదట కొన్ని ప్రతిబంధకాలను ఎదుర్కొన్నా మొదటిరోజు ఆట పూర్తి అయ్యేటప్పటికి బలస్థానంలో వుంది.

స్కోరు సంక్షిప్త స్వరూపమిది:

మైసూర్: మొదటి ఇన్నింగ్స్-281.

[కృష్ణమూర్తి-40, కృష్ణ-29, జె. వి. పటేల్-88, ప్రసన్న-డౌట్ కాలేదు-32; రాణాప్రతాప్‌గుప్త, వి. ఆర్. పటేల్ చెరి రెండు వికెట్లు. పద్మనాభం, డి. ఏ. ఎస్. మూర్తి చెరి మూడు వికెట్లు నష్టపరిచారు.]

వికెట్లు పడిన దశలు:

1-8, 2-28, 8-74, 4-88, 5-115, 6-152, 7-166, 8-168, 9-185.

ఆంధ్ర: మొదటి ఇన్నింగ్స్ — బాలును వికెట్టుకు 41.

[రామ్‌స్వరూప్-12, కబీర్‌లాల్-0, రామ్రపసాద్-డౌట్ కాలేదు-18, హుస్సేన్-దబ్బుతగిలి విరమణ-2, మూర్తి 2, లక్ష్మణ్-1, రాధారమణ-డౌట్ కాలేదు-6; ఎక్స్‌ట్రాలు-ఆరు, భాస్కర్‌రావు, ప్రసన్న చెరి రెండు వికెట్లు నష్టపరిచారు.]

వికెట్లు పడిన దశలు: 1-17, 2-18, 3-27, 4-35.

ఆంధ్ర - మైసూర్ క్రికెట్ పోటీ

మైసూర్ బ్యాటింగ్

బెంగుళూరు, నవంబరు 24: నేడిక్కడ సెంట్రల్ కాలేజి క్రికెట్ (గ్రౌండ్)లో ఆంధ్ర- మైసూరు (దక్షిణ మండలం) జాతీయ క్రికెట్ పోటీ ప్రారంభమైంది.

బొమ్మ బొరుసు వేయగా ఆంధ్రకు అనుకూలంగా నిర్ణయమైనది. మైసూరును ఆంధ్ర బ్యాటింగ్‌కు పంపి మధ్యాహ్నభోజన విరామ సమయానికి 97 పరుగులకు బాలును వికెట్లు నష్టపరచింది.

వికెట్లు పడినదశలు 1-8; 2-28; 3-74; 4-88.

ఆంధ్ర జట్టులో క్రింది ఆటగాళ్ళు కలరు:

ఎమ్. ఎస్. హుస్సేన్ (కెప్టెన్), కె. ఎస్. పద్మనాభం, బి. ఆర్. పటేల్, రామ్రపసాద్, ప్రతాప్ గుప్త, బిలం, రామ్‌స్వరూప్, లక్ష్మణ్, రాధారమణ, కబీర్‌లాల్, డి. ఏ. ఎస్. మూర్తి, టి. రామకృష్ణ.

మూడు రోజులపాటు పోటీ జరుగుతుంది.

నిన్న వర్షం మూలాన ఆటస్థలం మందగతి ఆటకు కారణమౌతున్నది.



నీపా యుద్ధరంగంలో ఒక రక్షణస్థావరంపైన్న శత్రువు నెదుర్కొడానికి సంసిద్ధులై ఉన్న భారత సైనికులు.

తరాన్ని బట్టి మాగాణి పొలాలపై అదనపు శిస్తులో రాయితీలు

చట్టానికి సంకల్పించిన సవరణలు

ప్రభుత్వ జలాధారాల నిర్వచనంనుండి బావులు, ఊరట కాల్వలు, మినహాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, నవంబరు 24

మాగాణి భూములకు కొంత సౌకర్యము చూపిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నేడు ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు (అదనపు విధింపు), సెస్సుసంస్కరణ చట్టమునకు కొన్ని సవరణలను ప్రకటించింది.

మాగాణి భూములపై అదనపు శిస్తు విధింపువలన కలిగే భారమును, ప్రభావమును గురించి చట్టముక్రింద అదనపుశిస్తు సందర్భమున నీరు అలస్యముగా అందటము, ముంపులాంటి అసౌకర్యాలకు గురిఅయ్యే చవిటిభూములు, కోస్తాభూములు, కొనసభూములను ఇతర మాగాణి భూములతో సమానముగా ఎంచగూడదని ప్రభుత్వము నిశ్చయించినట్లు ప్రభుత్వ ప్రకటనలో వుంది.

ఈ భూముల విషయంలో అదనపు శిస్తు విధింపు తరములేక భాగాల ఆధారముగా వుండాలన్నారు.

ఇందు నిమిత్తమునట్టిమును సవరించి వచ్చేనెల సమావేశము కావున్న శాసన సభియందు వుంచదలచారు.

చట్టమునకు వ్యతిరేకముగా రాష్ట్ర వ్యాప్త ఆందోళన ఫలితముగా కొన్ని ఇబ్బందులను తొలగించుటకు ప్రభుత్వము నిశ్చయించింది. మొదటిలో ఈ చట్టముద్వారా గుర్తించిన ఆదాయము వసూలు దనుకున్నారు. ఈ సవరణల ఫలితముగా ఇరవై కోట్లు రావచ్చని అనుకుంటున్నారు.

ఈ బిల్లు 1962 జూలై నుండి అమలులోకి వచ్చినట్లు భావిస్తారు.

ప్రధాన చట్టములోని క్లాజు 4 స్థానే ఈ క్రింది క్లాజు వుండాలి.

"ఈ క్రింది పట్టీలో I, II, III తరగతులలో ఉదహరించబడిన ప్రభుత్వ నీటివనరుల క్రింది మాగాణి భూముల విషయంలో 100%, IV తరగతి లో ఉదహరించబడిన నీటివనరుగా క్రింది భూమికి 50% చొప్పున ఫసలీ పంటపన్ను రాబికి ప్రభుత్వము చేసే శిస్తుపై అదనముగా వసూలు చేస్తారు.

అయితే అదనపుశిస్తు, పంటపన్నుగానికి యకరానికి చెల్లించవలసిన శిస్తు కలిసి కాలము (1) లో ఉదహరించిన మాగాణి భూమికి సదరు భూమికి (ఎ) ఏక్ ఫసలీ భూమివిషయంలో కాలము (2) లోను (బి) దుఫసలీ భూమి విషయంలో కాలము (3) లోను ఉదహరించిన కనిష్టమొత్తములకు తక్కువ కాగాను గరిష్ట మొత్తములకు మించి వుండకూడదు.

బావి, చెరువుకాలవ, ప్రవాహకాలవ, ఆధునికట్టల ప్రభుత్వ నీటివనరులక్రిందికి రావు.

తరము, భాగాల విభజన రివిన్యూ, పటేల్ పెంటు రికార్డులలో వలెనే భూమి స్వభావము

(1)

తరగతి (ప్రభుత్వ నీటివనరు క్రింద నిస్సీగ్రము	తరము పెం	భాగాల విభజన	కనిష్ఠ మొత్తం	గరిష్ఠ మొత్తం	కనిష్ఠ మొత్తం	గరిష్ఠ మొత్తం
	ఎ	బి	సి	ఎ	బి	ఎ	బి
(i) 50 వేల ఎకరాలు	(ఎ)1టు5	16టు12	రూ 20	రూ 24	రూ 30	రూ 36
	(బి)6టు8	12½టు9	రూ 15	రూ 18	రూ 22.50	రూ 27
అంతకు పైన	(సి) 9	8½				
	అప్పైన	అలాపు	రూ 12	రూ 15	రూ 18	రూ 22.50
(ii) 5 వేల నుండి 30 వేల ఎకరాలు	(ఎ)1టు5	16టు12	రూ 15	రూ 18	రూ 22.50	రూ 27
	(బి) 6	11½				
	అప్పైన	అలాపు	రూ 12	రూ 15	రూ 18	రూ 22.50
(iii) 50 నుండి 30 వేల ఎకరాలు	అన్ని	అన్ని భాగాలు	రూ 9	రూ 14	రూ 13.0	రూ 1
(iv) 50 ఎకరాలు లోపు	అన్ని తరములు	అన్ని భాగాలు	రూ 6	రూ 12	రూ 9	రూ 18

(2) (3)

ఎకరాము మాగాణికి విధింపు లేటు

ఏక్ ఫసలీ	దు ఫసలీ

అయినప్పటికీ వుండాలి.

ఏ భూమి విషయంలో నీ నాతరము లేదా భాగాల రివిన్యూ లేదా పటేల్ మెంట్ రికార్డులలో ఏ పేరు కాని ఎడల ఆటువంటి భూమివిషయంలో తరము నిర్ణయం అతి అరుదు భూములను బట్టి నిర్ణయించబడాలి.

(ప్రధానచట్టములోని క్లాజు 5 లో "రిపర్‌చాసెల్" (పంటకాలువలు) అనే మాటలను తీసివేయాలి. "ప్రమాణీకరించిన", 'భూమిశిస్తు విధింపు' అనే మాటలకుబదులు 'విధింపు' అనివుండాలి.

క్లాజు 5 8 స్థానే ఈ క్రిందిక్లాజును చేర్చాలి.

"జిల్లా కలెక్టరు అప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్ గెజెటులోను, జిల్లా గెజెటులోను ప్రకటనద్వారా క్లాజు 5 4 క్రింద I, II, IV తరగతులక్రిందకుతగ్గే ప్రభుత్వ నీటివనరులను నిర్ధారణ చేస్తాడు. అదేవిధముగా ప్రకటనద్వారా తీసివేయవలసిన, చేర్చవలసిన వనరులను చేర్చుకుంటాడు.

క్లాజు 5 (1) క్రింద ప్రకటించబడిన ప్రకటనద్వారా నష్టపడేవారికి; జిల్లా గెజెట్‌లో ప్రచురించబడిన 30 రోజులలో గా రివిన్యూఅధికారుకు అప్పీలు చేసుకోవచ్చును. వారి నిర్ణయంపై అప్పీలులేదు.

ఆకాశవాణి

మంగళవారం, నవంబరు 27

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 భక్తిరంజని: 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి రిలే) 7-30 మూలికి రావ్ రాయ్ చూర్కర్: ఖయాల్ 7-45 సుగమ సంగీత 8-15 హిం. వా. 8-30 విజయవాడ బలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11.40 ఉన్నత పాఠశాలలకు విజ్ఞాన యాత్ర 12-10 ఉ. పాఠశాలలకు (ఉర్దూ) 12.30 కార్మికుల కార్యక్రమం 1-00 మొహమ్మద్ ఆజీ మొహమ్మద్ ఘజల్ 1-15 మూలికి రావ్ రాయ్ చూర్కర్: ఖయాల్ 1-30 లయవిద్యాసం 2-00 బి బలె 2-10 ఉ. వా. 2-20 బి బలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 సాంఘిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 సుగమ సంగీతం 6-30 నగరవాణి 7-15 కన్నడ శ్రోతలకు 7-30 సాహిత్యవందిని 7-45 రేడియో వారావాహిని 8 ప్రసంగం (ఉర్దూ) 8-10 విరామ సంగీతం 8-15 పరిణయపత్రిక: శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-30 ఎస్ జె. రావు: వీణ 8-55 పార్లమెంటు ఈరోజు 9-15 ఉ. వా. 9-30 విశ్వవిద్యాలయాలకు 10-00 మూలికి రావ్ రాయ్ చూర్కర్: ఖయాల్ 10-30 పరోడ్ 11-00 ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ బలె 7-45 ప్రసారసమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ బలె 9-00 ప్రసారసమాప్తి.

(49 02 మీటర్లు)

మ॥ 11-40 ఎ బలె 12 10 పి హైదరాబాదారి 12 30 ఎ బలె 2-00 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ బలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ బలె 8-00 సంస్కృత నాటిక (విజయవాడ నుండి రిలే) 8.30 ఎ బలె 9-15 పి హైదరాబాదారి 9-30 ఎ బలె 10-30 హరికథ (విజయవాడనుండి రిలే) 11-00 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 భక్తిరంజని 6-55 ప్రసార తరంగిణి 7-15 సంగీతశిక్షణ 7-30 పి. ఆదినారాయణ 7-45 హిం. వా. 8-30 మేడేగల్లి వరదాచార్యులు: వీణ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 కార్మికుల కార్యక్రమం 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే) 12-10 గానమంజరి 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే) 1-00 పేరంటం 1-30 పి. ఆదినారాయణ 2.00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 సాంఘిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యవందిని (హైదరాబాదు నుండి రిలే) 7-45 రేడియో వారావాహిని (హైదరాబాదు నుండి రిలే) 8-00 జానపద నృత్యం 8-30 ఉత్తర భారతశిల్పాలు శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8 45 ఫిల్మ్ సంగీతము 8.55 పార్లమెంటు ఈరోజు 9.15 పరిచయ 9-30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాదు నుండి రిలే) 10-30 వారికథ 11-00 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 7-45 మంగళగానం 7.50 తుదిప్పాడిలల్ 7-0 వాద్యగోష్ఠి 7-10 పేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 తి. వా. 7-30 పి. ఆనంతలక్ష్మి 7-45 రేడియో కెయిదిమలరి 1-00 మధురగీతం 1-15 ప్రసారసమాప్తి.

మ॥ 12.30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళం) 1-0 కదంబం 1-15 వాద్యగోష్ఠి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణ సూచన గీతమంజరి 1-0 తి. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళం) 2-40 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 టి. ఆర్. బాలేంద్రన్ 7-5 ప్రాం. వా. 7-15 గ్రామస్థులకు (తిరుచ్చినుండి రిలే) 7-15 తి. వా. 7-30 చిత్రగానం 7-45 బిజలె 8.55 పార్లమెంటులో ఈరోజు 9-0 సంగీతమాల 9-15 రాహుచలితేలలే 9-30 తిరుచ్చిబలె 9.50 కవిచూల్ శ్రీధర్: స్వీయకథ (తమిళం) 10-00 సంగీతామృతం 10-30 ప్రసారసమాప్తి.

మద్రాస్ (బి)

(211.3 60.98 మీటర్లు)

ఉ॥ 6-45 ఎ బలె, 7-15 సంగీత మంజరి, 7-30 ఎ బలె, 8-15 ప్రసార సమాప్తి.

(211.3, 49 80 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం (తిరుచ్చినుండి రిలే) 12-30 ఎబలె, 1-00 ఎ బలె, 1 40 గీతమంజరి, 2-00 మధుర గీతం, 2-10 ఎ బలె, 2-40 ప్రసార సమాప్తి.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్యసంగీతం, 6-05 ఎ బలె, 6-15 వాతావరణ సూచన, వాణిజ్యవార్తలు (ఆంగ్లం) 6-25 కార్యక్రమ వివరణ (తమిళం) 6-30 పలని విజయలక్ష్మి, 7-15 గోటువాద్యం: 7-30 ఎదు ఇలక్కియం-ఎయుతాలరిసి సోకుదన్న (తమిళం) 7-45 తిరుచ్చిబలె 9-15 గౌరవం నాటిక (తమిళం) 9-30 తెనాలి రామకృష్ణ, రేడియో సంగీత చిత్రం 10-30 ప్రసార సమాప్తి.

టోటీలకు, టోర్నీ వారికి ఇక్కట్టు

సర్కారుకు రు. 30 వేలు మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 23: టోలటీకు టోర్నీ వారికి 40 యిండ్లను కర్మించుటకు ప్రభుత్వము సర్కారుకు మంజూరిచేసిన రు. 30 వేలు మంజూరు చేసినట్లు ఎక్సైజ్‌మంత్రి కీ. శ్రీ లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఒక్కొక్క యింటికి పెయ్యిరూపాయలు ఖర్చు అవుతుందని అంచనా.

ఉత్పత్తిదారులు ధరలు పెంచకపోతే మేము ధరలు పెంచము

రాష్ట్ర రక్షణ ఉపసంఘానికి వివిధ వాణిజ్య సంస్థల హామీ

హైదరాబాదు, నవం 24 ఉత్పత్తిదారులు ధరలు పెంచకుంటే తాము ధరలు పెంచమని రాష్ట్రంలోని వివిధ వాణిజ్య సంస్థలవారు ఆంధ్రప్రదేశ్ రక్షణ సంఘం తాలూకు "ఉత్పత్తి - ధరల అదుపు" ఉపసంఘానికి హామీయిచ్చారు.

ఈ ఉపసంఘం అధ్యక్షులైన లఘుపరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య నేడు ప్రతికలవారి ముచ్చటిస్తూ, ఆపదల పరిస్థితి కొలంలో మామూలుకంటే తక్కువ లాభాలు తీసుకోవాలని నిర్ణయించుకున్నామనిచాలామంది వ్యాపారస్థులు తమ సంఘానికి చెప్పారని, బియ్యము, పెరపకాయలు, నూనెలు వగైరాలాంటి వస్తువులధరలు యీవారకే తగ్గించబడినవని చెప్పారు. రక్షణాపదరాలకు కావలసిన సరుకు లన్నిటిలో పేటెని ఉత్పత్తి చేయుటప్రోత్సహించేందుకు తమ సంఘం వివరాలు సేకరిస్తున్నదన్నారు. రక్షణ శాఖకు సంబంధించిన వస్తువుల ఉత్పత్తి చేసే, ముఖ్యమైన పరిశ్రమలవారు రక్షణాపదరాలను పూర్తిగా తీర్చేందుకు హామీ నిచ్చారన్నారు.

మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య యింకా యిలా అన్నారు: వాడికంబార్గ సహకార సంఘాలకల్లా తమ వ్యాపారం దెబ్బతింటుందని కొన్ని వ్యాపారసంఘాలవారు చెప్పారు. వారి మామూలు వ్యాపారానికి విరుద్ధంగా యీ సహకార సంఘాలు హానికరము కావని మేము చెప్పాము. కార్మిక ప్రతినిధులనుకలుపుకొని, ఆపదల పరిస్థితి దాటిపోయే వరకు యాజమాన్యములు, కార్మికుల మధ్యనున్న వివాదాలను లేవదీయవద్దని వారికి చెప్పము. ఏవైనా కొత్తి వివాదాలు ఆపదల పరిస్థితి కాలంలో తలెత్తితే వాటిని ప్రభుత్వమే చూస్తుంది. ఇందుకు పూర్తి సహకారం మిచ్చేందుకు కార్మిక ప్రతినిధులు తమ అంగీకారాన్ని చెప్పడంచారు. అంతేగాకుండా ఆపదలు మైతే ఎక్కువకాలం పనిచేసేందుకు కూడా తమ సంసిద్ధతను ప్రకటించారు.

న్యూపర్రాక్(షర్రాక్), అహమ్మదాబాద్. న్యూపర్రాక్, నడియాడ్. స్టాండర్డ్, బొంబాయి. స్టాండర్డ్ (న్యూఐనా), బొంబాయి. స్టాండర్డ్, దీవన్. నసూనీ, బొంబాయి. నసూనీ (న్యూ యూనియన్), బొంబాయి. సూరత్ కాటన్, సూరత్. మఫతలాల్ సైన్, నవసారి. గగల్‌భాయ్ జూట్, కలకత్తా. ఇండియన్ డైస్టఫ్, బొంబాయి.

పరిశుభ్రమైనవి

పోవిధ రుచులకూరలు మీదిగా వస్తువులకొరకు అనేక కూరగాయలు - రూ 3-50
రుచులు - శ్రీగారు గురించి అనేక రూ 3-50
సంతోషము - గ్రంథరోగాలకి 60 నమీన
సులభ మార్గాలు - రూ 3 50
అత్యుత్తమ దమ్మాలు వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తవారులు రూ 6-00
ఉద్యోగదర్శిని - మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పాలిచే మార్గాలు రూ 5.00
అత్యుత్తమము - కిరణానంతరం అత్యున్నత గురించిన సమీప అన్ని పరిశోధనలు. రూ 2-50
పోస్టు ఖర్చులుచేరి పంపిన ఎడ్రస్సుకు బ్రాంచీ పి పి పోస్టుద్వారా మీయింటికి పంపబడును

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర



అందరూ అభిలషించే బహుమతి

జెయికో కేంబ్రిడ్జి అలారమ్

ఉపయోగకరమైనది — అందమైనది — సుఖంగా ఇవ్వగలిగినది!

జెయికో 'కేంబ్రిడ్జి' అలారమ్ ఇవ్వడానికి వచ్చుకోడానికి కూడా ముచ్చటగా ఉంటుంది. స్టీల్‌ఫినిష్ చేయబడింది. వినసైన కాలాన్ని చూపిస్తుంది. న్యాయమైన వెం. మద్దులాలికే రకరకాల డయల్స్. రంగులలో మీకు నచ్చినవి తీసుకోవచ్చు.

ముఖ్యమైన వాటి వ్యాపారస్థులందరివద్ద దొరకును

జెయినా లైమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఢిల్లీ-6.

మెసర్స్ పి. జె. షేర్, 2 బంగరు స్ట్రీటు, మద్రాసు-1.
మెసర్స్ పి. జె. షేర్ & కంపెనీ, 427 సుల్తాన్‌పేట, బెంగుళూరు.

JWT-JC-2445-TE

మఫతలాల్

2x2 వాయిల్స్, లెనోన్‌తో ఫ్యాషన్‌లు ప్రారంభం కాగలవు

న్యూపర్రాక్(షర్రాక్), అహమ్మదాబాద్. న్యూపర్రాక్, నడియాడ్. స్టాండర్డ్, బొంబాయి. స్టాండర్డ్ (న్యూఐనా), బొంబాయి. స్టాండర్డ్, దీవన్. నసూనీ, బొంబాయి. నసూనీ (న్యూ యూనియన్), బొంబాయి. సూరత్ కాటన్, సూరత్. మఫతలాల్ సైన్, నవసారి. గగల్‌భాయ్ జూట్, కలకత్తా. ఇండియన్ డైస్టఫ్, బొంబాయి.

నేడేచూడండి మద్రాస్-ప్రభాత్

కోజా 3 ఆటలు

సంగీతా వారి "ఇంటి గుట్టు"

దర్శకత్వం వేదాంతం రాఘవయ్య | నిర్మాత శాస్త్రి ఆకెళ్ళ

Joshina

జోషినా త్వరగా శాశ్వతమైన నివారణ నిచ్చును. బద్ధకపు నొప్పులను, జ్వరలక్షణములు తగ్గించును. త్వరగా జలుబు నుండి కాపాడుకొనుటకు శరీరము నిను రక్షించుకొనును.

DELHI Kanpur - Patna

శ్రేష్ఠతమమగు రక్షణనిచ్చు అల్యూమినియం పెయింటు

షాలిమార్ లస్ట్రాల్

త్వరలో ఎండి, అటిపచ్చి, శీతోష్ణస్థితికి చెక్కు చెదరని షాలిమార్ లస్ట్రాల్ శ్రేష్ఠతమమగు అల్యూమినియం పెయింటు. మామూలుకన్న ఎక్కువ స్థలమునకు రంగు వేయుటకుపకరించి, ఎండిన తర్వాత ఇది చక్కగా ప్రకాశించును.

షాలిమార్ లస్ట్రాల్ తేమను అనికట్టుటలో చాలా హెచ్చుగా పనిచేస్తూ, తుప్పు మొదలగు వాటిని నిరోధించి, బొబ్బలు, తొక్కులు, నల్లబడటం లేకుండ, హెచ్చు టెంపరేచర్లుకలుగు చోట్లలో ఉపయోగించవచ్చును.

షాలిమార్ లస్ట్రాల్ స్టోరేజి టాంకులు, గాసామీటర్లు, మెషీన్లు, బ్రిడ్జీలు, రెయిలింగ్స్, ఇంటి కప్పులు, గొట్టములు, బొమ్మల ఫ్రేములు మొదలగు వాటన్నిటికి ఉపయోగించవచ్చును.



షాలిమార్ పెయింట్స్

కలకత్తా - బొంబాయి - మద్రాసు

న్యూఢిల్లీ - కాన్పూరు

PJA A MEMBER OF PINCHIN JOHNSON AND ASSOCIATES

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad
Phone: Madras 22244 & 21747 Hyderabad: 5703.